

2వ పేజీలో...

## పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

అధికారులు ప్రతి రోజు తనిఖీలు చేయాలి


పనుల్లో నాణ్యత లోపాలుంటే కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలి

జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్


# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

సోమవారం 28, జూలై 2025 16 పేజీలు

# తస్మాత్ జాగ్రత్త

అప్రమత్తతోనే ఆరోగ్యం

వర్షాకాలం వ్యాధులతో భయం

వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతతోనే నివారణ

**ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :** ప్రస్తుత వర్షకాలంలో సీజనల్ వ్యాధులు విజృంభించే ప్రమాదం ఉంది. వర్షాకాలంలో నీటి నిల్వలు ఉండటంతో దోమలు, ఈగలు వృద్ధి చెంది అంటువ్యాధులు వేగంగా విస్తరించే అవకాశం ఉంది. కలుషిత నీటివల్ల డయేరియా, అతిసారం వంటి వ్యాధులు విస్తృతంగా వస్తాయి. దీనికి తోడు దోమకాటు కారణంగా మలేరియా, డెంగీ, చికున్ గున్యా వంటి వ్యాధులు వచ్చే అవకాశం లేకపోలేదు. వైద్య, ఆరోగ్యశాఖ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు ప్రణాళిక రచించినప్పటికీ వ్యక్తిగతంగా ఎవరికి వారు కొన్ని నియమాలు తప్పక పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సమాజ ఆరోగ్యం కోసం సమష్టిగా పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి.

**వైరల్ ఫీవర్ (విష జ్వరం) :**

వాతావరణంలో మార్పులు, కొన్నిరకాల వైరస్ల కారణంగా వైరల్ ఫీవర్ సోకుతుంది. ఇంట్లో ఒకరికి వస్తే మిగతా వారికి కూడా ఈ ఫీవర్ బారిన పడే అవకాశం ఉంది. ఈ జ్వరంలో రోగికి 103 నుంచి 107 ఫారిన్ హీట్ వరకు జ్వరం ఉంటుంది. గొంతు నొప్పి, జలుబు, ఆకలి మందగించడం, తలనొప్పి, ఒంటి నొప్పులు వంటి లక్షణాలు కనిపిస్తాయి.

**మలేరియా :**

వర్షాకాలంలో దోమకాటుతో వచ్చే వ్యాధుల్లో మలేరియా ప్రధానమైంది. దోమ కుట్టిన

2 లో..

# రైతన్నా.. విష సర్పాలతో జాగ్రత్త

కాటు వేస్తే మంత్రగాళ్ల వద్దకు కాకుండా సమీప ఆస్పత్రికి వెళ్లాలి

అప్రమత్తతే రక్ష అంటున్న వైద్యులు

**ప్రభాతవార్త, కోనరావుపేట :** వర్షాకాలంలో పాములుఇతర విష పురుగుల బెడద ఎక్కువగా ఉంటుంది. ప్రధానంగా మండల వ్యాప్తంగా ఉదయం లేచి వ్యవ సాయ పనులకు వెళ్లే రైతులకు ఈ బాధలు తప్పవు. వీరు ఉదయం పూట పొలం గెట్ల వెంబడి చూసుకోకపో వడంతో ప్రమాదాలు జరుగుతుంటాయి. మరో వైపు గ్రామాలకు దూరంగా ఉండే వసతి గృహాలు, గురు కులాల్లో చదివే విద్యార్థులకు విష సర్పాలతో ప్రమాదం పొంచి ఉంది. పాము కాటుకు గురైన వారికి సకాలంలో చికిత్స అందించకపోతే విలు వైన ప్రాణాలు గాలిలో కలిసిపోతాయి.



2 లో..



9వ పేజీలో...

# వైద్య,విద్యా రంగాలకు కేంద్రం అత్యధిక ప్రాధాన్యత

## కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా కేంద్రంలోనీ జనరల్ ఆసుపత్రిలో కేంద్ర నిధులతో నిర్మించిన 'క్రిటికల్ కేర్ బ్లాక్' భవనాన్ని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, మానకొండూరు శాసనసభ్యుడు కవ్వంపల్లి సత్యనారాయణతో కలిసి ఆదివారం ప్రారంభించారు. ఆ భవనమంతా కలియ తిరిగి ఏర్పాట్లు పరిశీలించారు. అధికారులతో సమావేశమై మౌలిక సదుపాయల కల్పన, సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి బండి సంజయ్

# తస్మాత్ జాగ్రత్త

**(మొదటి పేజీ తరువాయి..)**

10 నుంచి 14 రోజులలోపు అది లక్షణాలు బయట పడతాయి. రోజు విడిచి రోజు జ్వరం రావడం, తలనొప్పి, ఒంటి నొప్పులు, చలి ఎక్కువగా ఉంటుంది. చెమటలు పట్టడం, కొన్ని సార్లు వాంతులు కూడా వచ్చే అవకాశం ఉంది. జ్వరం వచ్చిన తొలి రోజునే మలేరియాను నిర్ధారించవచ్చునని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఈ వ్యాధికి సకాలంలో చికిత్స పొందకపోతే కాలేయం. కిడ్నీ, గుండె, రక్తనాళాలపై ప్రభావం చూపి రోగి కోమాలోకి వెళ్లే ప్రమాదం పొంచి ఉంది.

**డెంగీ :**

దోమ కుట్టిన వారం తర్వాత ఆకస్మికంగా తీవ్ర మైన జ్వరం వస్తుంది. కళ్లు కదిలించలేని పరిస్థితి ఎదురవుతుంది. ఎముకలు, కండరాల్లో భరించలేని నొప్పి వస్తుంది. కొందరి శరీరంపై పొక్కులు, దద్దుళ్లు వంటివి వస్తాయి. వాంతులు, వికారం, రక్తంతో కూడిన మలవిసర్జన కనిపిస్తాయి. ఈ వ్యాధికారక వైరస్ రక్తంలో ఉత్పత్తి అవుతున్న ప్లేట్లెట్స్ను తినేస్తుంది. ఫలితంగా రక్తంలో ప్లేట్ లెట్ సంఖ్య గణనీయంగా తగ్గి అంతర్గత రక్తస్రావం అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని వైద్యులు సూచిస్తున్నారు. నీటిపై ఉండే దోమద్వారా ఈ వ్యాధి వ్యాపిస్తుంది. అందుకే నీటి నిలువలు లేకుండా చూసుకోవాలి ఒకవేళ నీటి నిలువ ఉంచవలసి వస్తే వాటిపై కచ్చితంగా మూతలు ఏర్పాటు చేయాలి. నిరక్ష  ్యం చేయకూడదు.

**చికున్ గున్యా :**

డెండీ కారక దోమకాటుతోనే చికున్గున్యా వ్యాధి సోకుతుంది. గున్యా వైరస్ బారిన పడిన వారిని కుట్టిన దోమ మరొకరికి కుట్టడం ద్వారా ఈ వ్యాధి వ్యాపిస్తుంది. ఈ రకమైన జ్వరం వచ్చిన వారికి ఒంటి నొప్పులు, తీవ్రమైన కీళ్ల నొప్పులు ఉండి కాళ్లు చేతుల్లో వాపులు కనిపిస్తాయి. మూడు నుంచి ఆరు నెలలపాటు ఈ నొప్పులు తగ్గవని వైద్యులు చెబుతున్నారు. డయేరియాకలుషిత నీరు, ఆహారం, నిల్వ ఉన్న ఆహార పదార్థాలు తీసుకోవడం వల్ల డయేరియా సోకుతుంది. వ్యాధిసోకిన వారికి నీళ్ల విరోచనాలు అవుతాయి. రోజుకు నాలుగు నుంచి ఐదుసార్లు విరోచనాలు అయితే డయేరియాగా గుర్తించాలి. అయితే రోగికి రోజులో పది నుంచి 20 సార్లు నీళ్ల విరోచనాలు అవుతాయి. వాంతులు కూడా ఎక్కువగా ఉంటాయి. కలుషితం వల్ల ఈ వ్యాధి సంభవిస్తుంది. కాబట్టి కుటుంబ సభ్యులతో పాటు పరిసర ప్రాంతాల్లోని ప్రజలందరూ ఆనారోగ్యాని కి గురయ్యే అవకాశం ఉంటుంది.

**జాగ్రత్తలు :**

డయేరియా సోకిన రోగికి కాసి చల్లార్చిన నీటిని మాత్రమే తాగించాలి. కొబ్బరినీళ్ళ, మజ్జిగ, కొన్ని రకాల శీతల పానీయాలు ఇవ్వాలి. లీటర్ నీటికి ఓఆర్ఎస్ ప్యాకెట్లు కలిపి మూడు నుంచి నాలుగు గంటలకు ఒకసారి తాగించాలని వైద్యుల సలహా, ఈ సీజన్లో సాధ్యమైనంత వరకు బయట ఆహారం, నిల్వ ఉన్న ఆహార పదార్థాలకు దూరంగా ఉండడం మంచిది. ఇంటి పరిసరాలలో నీటి నిల్వలు ఉండకుండా చూసుకోవాలి. శుభ్రమైన మంచినీటిని మాత్రమే తాగాలి. బయట పదార్థాలకు దూరంగా ఉండాలి. ఇంట్లో ఆహారం తినే ముందు కాళ్లు చేతులు పరిశుభ్రంగా కడుక్కోవాలి. ఇంట్లో దోమలు వృద్ధి చెందకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ఇంటి ఆవరణలో పాత టైర్లు, తాగి పడేసిన కొబ్బరి బోండాలలో వర్షం నీరు నిలవడంతో దోమలు పెరుగుతాయి. ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకొని దోమలు వ్యాప్తి చెందకుండా నివారించగలిగితే వ్యాధులు సోకే అవకాశం కూడా ఉండదు. ఆ దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలి.

**ముందస్తు చర్యలు శూన్యం :**

గత వారం రోజులుగా వాతావరణం లో మార్పులు వచ్చి వర్షాలు కురడడంతో వేడిమి తగి వాతావరణం చల్లబడిపోయింది. గత వారం రోజుల నుంచి కురుస్తున్న వర్షాలతో రోగాల బారిన పడే అవకాశం ఉంది. ముందస్తుగా ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అధికారులు గ్రామాలలో పరిసరాలు, వ్యక్తిగత శుభ్రత వంటి వాటిపై అవగాహన సదస్సులు నిర్వహించటం లేదు. దోమలు వృద్ధి చెందకుండా ఎలాంటి చర్యలు చేపట్టడం లేదు. వ్యాధులు ప్రబలి గ్రామాలలో విష జ్వరాల బారిన పడకముందే గ్రామాలలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పిస్తూ, దోమలు నివారణకు తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



# పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

**జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త**

అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని అధికారులు ప్రతిరోజు పనులు పరిశీలించాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అధికారులు ఆదేశించారు జగిత్యాల జిల్లా మునిసిపాలిటీ పరిధిలోని సీసీ రోడ్డు మరియు డ్రైనేజీల పనులను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పరిశీలించారు. ఆదివారం రోజున జగిత్యాల జిల్లా మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులలో సీసీ రోడ్డు మరియు డ్రైనేజీలు పనులను పరిశీలించి 16 17 వార్డులలో పనులను పరిశీలించి వేగవంతంగా పూర్తి చేయాలని పనులు నాణ్యతంగా ఉండేలా పాటించాలని అధికారులకు ఆదేశించిన జిల్లా కలెక్టర్ . అదేవిధంగా వర్షాలు ఎక్కువ పడనున్నందున డ్రైనేజీలలో చెత్త డబ్బాలు ప్లాస్టిక్ కవర్స్ లాంటివి ఎక్కడైనా ఉన్నట్లయితే వెంట వెంటనే తీయించి శుభ్రం చేయించాలని వర్షపు నీరు అక్కడక్కడ నిలిచినట్లయితే ఆయిల్ బాల్స్ వేయించాలి పిచ్చి మొక్కలు ఉన్నట్లయితే తీయించాలి సైనిటైజర్ చేయించాలి పరిసరాల పరిశుభ్రత పాటించాలని అధికారులకు ఆదేశించిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట. జగిత్యాల్ మున్సిపల్ అధికారి స్పందన మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# రైతన్నా.. విష సర్పాలతో జాగ్రత్త

**(మొదటి పేజీ తరువాయి..)**

**ఈ జాగ్రత్తలు తీసుకోవాలి...**

రైతులు పంట చేలకు వెళ్తున్నప్పుడు పాదర క్షలు వేసుకోవాలి. రాత్రి పూట, తెల్లవారుజామున పొలాలకు వెళ్లేట ప్పుడు టార్చిలైట్లు వెంట తీసుకెళ్లాలి. పశుగ్రాసం, గడ్డి వాములు, చెత్త కుప్పలు, కట్టెలు, దుంగలురాళ్ల కుప్పలు ఉన్న చోట పాములు ఎక్కువగా తిరుగు తుంటాయి. చేతిలో చేసుకుంటూ ముం దుకు సాగాలి. కర్ర పట్టుకుని శబ్దం మోటార్లు, స్టాటర్ల డబ్బాలోను విష సర్పాలు సేద తీరుతుంటాయి. వాటి తలుపులు తీసే క్రమంలో జాగ్రతగా పరిశీలించాలి. ఇంటి ఆవరణలో సైతం చెత్తను పోగు చేసుకోకూడదు. ముళ్ల పొదలు, గడ్డిని తొల గించి పరిశుభ్రంగా ఉంచుకోవాలి. కాటు వేస్తే లక్షణాలు.. విష సర్పం కాటు వేస్తే కోరల గాయం కనిపిస్తుంది. నొప్పి తీవ్రంగా ఉంటుంది. విషం క్రమంగా శరీరమంతా వ్యాప్తిస్తుంది. నాలుక మందమవుతుంది. గొంతు కం దరాలు బిగుసుకుంటాయి. చొంగ కారడంతో పాటు కళ్లు కనిపించకపోవడం, శరీరం మొద్దు బారడం వంటి లక్షణాలు కనిపి స్తాయి. ఒక వేళ ఎవరైనా పాము కాటుకు గురైతే వారికి ధైర్యం చెప్పాలి. కాటేసిన చోటుకు కొంత పైభాగంలో కట్టు కట్టాలి. వెం టనే ఆస్పత్రికి తీసుకెళ్లి చికిత్స అం దించాలి. అంతేకాని సంప్రదించ కుండా మంత్రగాళ్లను ఎట్టి పరిస్థితుల్లోనూ ఆశ్రయించవద్దు.

**వెంటనే సమీప ఆసుపత్రికి తరలించాలి.**

**ప్రాథమిక వైద్యశాల డాక్టర్ వేణుమాధవ్...**

పాము కాటుకు గురైన వ్యక్తిని జాప్యం చేయకుండా సకాలంలో సమీప ఆస్పత్రికి తరలిం చాలి. వెంటనే వైద్యం అందించాలి. తొందరగా యాంటీ వీనమ్ సీరమ్ ఇంజక్షన్ వేయించాలి. నిరక్ష  ్యం వహిస్తే ప్రాణాలకే అపాయం. అన్ని ప్రభుత్వ ఆస్పత్రుల్లో పాముకాటు విరుగుడు ఇంజ క్షన్లు అందబాటులో ఉన్నాయి

# తెలంగాణ ఉన్నంతకాలం బీఆర్ఎస్ ఉంటుంది

**కాంగ్రెస్ కు కారు కాల్చి వాత పెట్టే సమయం వచ్చింది..**

**స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలి...**

**భూపాలపల్లి నియోజవర్గ కార్యకర్తల సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*

తెలంగాణ ఉన్నంతకాలం బీఆర్ఎస్ ఉంటుందని కేటీఆర్ అన్నారు.కాంగ్రెస్ పాలనలో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కేటీఆర్ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో కేటీఆర్ మాట్లాడుతూ.. రూ.70 వేల కోట్లు రైతుబంధు వేసిన నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రం లోని బీఆర్ ఎస్ కార్యాలయంలో బిఆర్ ఎస్ జిల్లా అధ్యక్షురాలు, మాజీ జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి, భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణ రెడ్డి అధ్యక్షన ఏర్పాటు చేసిన సమావేశానికిహాజరైనారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ...అదే కాంగ్రెస్ పాలనలో ఓట్లు వచ్చినప్పుడు మాత్రమే రైతుబంధు పడుతుందని తెలిపారు. పాలిచ్చే బర్రెను పక్కనపెట్టి దున్నపోతును తెచ్చుకున్నారని అన్నారు. కరోనా సంక్షోభంలోనూ అభివృద్ధి, సంక్షేమ పథకాలను కేసీఆర్ ఆపలేదని గుర్తుచేశారు. కానీ ఇప్పుడు రాష్ట్రంలో ఎరువుల కోసం యుద్ధం చేయాల్సి వస్తోందని తెలిపారు. .కాంగ్రెస్ పాలనలో యూరియా బస్తాల కోసం రైతులు క్యూలైన్‌లో నిలబడుతున్నారని కేటీఆర్ తెలిపారు. ఒక ఆధార్ కార్డుపై ఒక యూరియా బస్తా మాత్రమే ఇస్తున్నారని పేర్కొన్నారు. భర్త, కొడుకు ఆధార్ పేరు మీద రెండు యూరియా బస్తాలు ఎక్కువ తీసుకుందని ఓ మహిళ మీద నాన్ బెయిలబుల్ కేసు పెట్టారని గుర్తుచేశారు. సంగెం మండలం నల్లబెల్లి ఊరిలో ఓ మహిళ తన ఆధార్ కార్డు, తన భర్త కొడుకుల ఆధార్ కార్డులు చూపించి 3 యూరియా బస్తాలు తీసుకున్నదని.. ఆ బస్తాలతో ఇంటికి వెళ్తుంటే పోలీసులు ఆపి, ఆ మహిళ మీద నాన్ బెయిలబుల్ కేసు పెట్టారని మండిపడ్డారు. ఈ దుర్మార్గపు ప్రభుత్వంలో యూరియా బస్తాలు తీసుకుంటే, ఏదో మర్డర్ చేసినట్టు మహిళా రైతులు అని కూడా చూడకుండా నాన్ బెయిలబుల్ కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.కామారెడ్డి బీసీ డిక్లరేషన్ పేరుతో బీసీలను కాంగ్రెస్ నాయకులు మోసం చేశారని కేటీఆర్ అన్నారు. ఏడాదికి బీసీల సంక్షేమానికి రూ.20వేల కోట్ల బడ్జెట్ పెడతానన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల పేరుతో మోసం చేశారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డికి పాలన చేతకావడం లేదని కేటీఆర్ విమర్శించారు. కరోనా సమయంలో కూడా కేసీఆర్ సంక్షేమ పథకాలను మాత్రం ఆపలేదని గుర్తుచేశారు. రేవంత్ రెడ్డి అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. తెలంగాణ ఉన్నంతకాలం బీఆర్ఎస్ ఉంటుందని స్పష్టం చేశారు. మేం ఎవరితోనూ కలిసే ప్రసక్తే లేదని తెలిపారు. లంకె బిందెలు, గల్లా పెట్టెలు కాదు.. ప్రభుత్వాన్ని నడపడానికి దమ్ము ఉండాలని అన్నారు. చేతకాని వాళ్లు నడిపితే పరిపాలన ఇలాగే ఉంటుందని ఎద్దేవా చేశారు. కేసీఆర్ మరోసారి ముఖ్యమంత్రి అయ్యాక మన కష్టాలన్నీ తొలగిపోతాయని ధీమా వ్యక్తం చేశారు.

**కాంగ్రెస్ నేతలకు బుద్ధిరాదు.. కేటీఆర్ ఆగ్రహం..**

త్వరలో జరగ బోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలని, కాంగ్రెస్ నాయకులకు కర్రు కాల్చి వాత పెట్టాలని, కాంగ్రెస్ పాలకులు డబ్బులు దండుకోవడానికే పనిచేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు.కాంగ్రెస్ పాలకులు డబ్బులు దండుకోవడానికే పనిచేస్తుస్తున్నారని టెండర్లు పిలిచి ప్రజాధనం లూటీ చేశారని అన్నారు. అవినీతిపై అసెంబ్లీలో నిలదీస్తామని తెలిపారు.కమీషన్లు వచ్చే చోటనే కాంగ్రెస్ పాలకులు పనిచేస్తున్నారని కేటీఆర్ విమర్శించారు. గృహలక్ష్మీ  ్మ పథకం కింద మహిళలకు 3వేల ఇళ్లు మంజూరు చేశామని తెలిపారు. పథకం పేరు మార్చి లబ్ధిదారులకు ఇళ్లు మంజూరు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరినప్పటికీ పట్టించుకోలేదని పేర్కొన్నారు. జిల్లాలో ఉన్న 3వేల మందికి లబ్ధి చేకూరే వరకు పోరాటం చేస్తామని స్పష్టం చేశారు.ఆరు గ్యారంటీలని చెప్పి కాంగ్రెస్ నేతలు ప్రజలను బురిడీ కొట్టించారని కేటీఆర్ ఆరోపించారు. ఇంట్లో ఉన్న అత్తాకోడళ్లకు పింఛన్లు ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి మోసం చేశారని అన్నారు. అత్తకు రూ.4వేలు, కోడలికి రూ.2500 ఇస్తామని ఇచ్చింది లేదని చెప్పారు. ఆడబిడ్డలకు ఒక్కొక్కరికి రూ.50వేల చొప్పున రేవంత్ రెడ్డి బాకీ ఉన్నారని తెలిపారు. కల్యాణలక్షీ  ్మ కింద తులం బంగారం అని చెప్పి మభ్యపెట్టారని మండిపడ్డారు. రైతుబంధు రూ.15వేలు ఇస్తామని రెండు నెలలు ఎగ్గొట్టారని అన్నారు. ఎన్నికలు వస్తేనే కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు ఇస్తోందని తెలిపారు. సమయం దొరికినప్పుడే కాంగ్రెస్ నేతలకు వాత పెట్టాలని అన్నారు. కాంగ్రెస్ నేతల బెదిరింపులకు ఎవరూ భయపడొద్దని స్పష్టం చేశారు. కర్రుకాల్చి వాత పెట్టకపోతే కాంగ్రెస్ నేతలకు బుద్ధిరాదని అన్నారు.బీఆర్ఎస్ హయాంలో ఎరువుల కోసం క్యూలైన్‌లో నిలబడిన రోజులు ఉన్నాయా అని కేటీఆర్ ప్రశ్నించారు. ఈ ముఖ్యమంత్రికి సమయానికి యూరియా ఇచ్చే సోయి లేదని విమర్శించారు. కోటిమందిని కోటీశ్వరులను చేస్తామని ముఖ్యమంత్రి మాటలు కోటలు దాటుతున్నాయని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సరైన తీర్పిస్తే దిగి వచ్చి పథకాలు అమలు చేస్తారని తెలిపారు.

# ఇందిరమ్మ ఇళ్లను కూల్చడం అన్యాయం

### నిరుపేదలకు అన్యాయం జరుగుతే చూస్తూ ఊరుకోం
### ఇందిరమ్మ ఇల్లు 2000 మంది లబ్ధిదారులకు వెంటనే డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించాలి
### మాజీ మంత్రి జీవన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





ఎలాంటి సమాచారం లేకుండా ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుల 100 ఇల్లు కూల్చడం సమంజసం కాదని వెంటనే వారికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించాలని మాజీ మంత్రి జీవన్ రెడ్డి పేర్కొన్నారుజగిత్యాల అర్బన్ నూకపల్లి హౌసింగ్ కాలనీ ఆదివారం సందర్శించి గతంలో కేటాయించిన వివిధ దశలలో నిర్మాణం ఉన్న ఇందిరమ్మ ఇండ్లను మాకు చెప్పకుండా కూలుస్తున్నారు అని లబ్ధిదారులు జీవన్ రెడ్డి దృష్టికి తీసుకురావడంతో కూల్చిన ఇండ్లను . మాజీ మంత్రి జీవన్ రెడ్డి పరిశీలించారు అనంతరం జగిత్యాల చేరుకొనిజగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో మాజీ మంత్రి వర్యులు తాటి పర్తి జీవన్ రెడ్డి విలేఖల సమావేశం నిర్వహించారుసందర్భంగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూజగిత్యాల పట్టణంలో ఇళ్లు లేని నిరుపేదలకు గతంలో నూకపల్లి లో 4000 ఇందిరమ్మ ఇల్లు కేటాయించి, ప్రభుత్వ నిధులు వెచ్చించారు అన్నారుగత పాలకులు బి ఆర్ ఎస్ నిలిచిన ఇళ్లకు నిధులు కేటాయిస్తే ఇల్లు పూర్తి అయ్యేవి. బీఆర్ఎస్ ప్రభుత్వం ఇల్లు యధావిధిగా నిర్మాణం పూర్తి చేస్తే కాంగ్రెస్కు ఎక్కడ పేరు వస్తదో అని డబుల్ బెడ్రూమ్ నిర్మాణాలు చేపట్టి ఇందిరమ్మ ఇల్లు అలాగే వదిలిపెట్టారు2000 ఇళ్లను కూల్చివేసి డబుల్ బెడ్రూమ్ ఇళ్ల నిర్మాణం తెర పై కి తీసుకువచ్చారు అన్నారుడబుల్ బెడ్రూ ఇల్లు తక్కువ స్థలంలో ఎక్కువ మంది లబ్ధిదారులు స్థలం అందుబాటులో ఉన్నచోట డబుల్ బెడ్రూమ్ ఇళ్ల నిర్మాణం అవసరం లేదు అన్నారు4000 మంది లబ్ది దారుల్లోఅనర్హులు ఉంటే తొలగించవచ్చు అలా కాకుండా ఇందిరమ్మ ఇల్లు కూర్చున్న ఎంతవరకు సమంజసం ఉన్నారుసొంత ఇంటి యజమానులను చేసేందుకు రూపొందించిన పథకం నూకపెల్లి ఇందిరమ్మ హౌసింగ్ స్కీమ్ దీన్ని నీరు గర్చే ప్రయత్నం చేయడం సరికాదన్నారు2018లో డబుల్ బెడ్రూమ్ ఇళ్ల నిర్మాణం పేరిట తొలగించిన 2000 ఇళ్ల లబ్ధిదారులకు ప్రాధాన్యత ఇవ్వాలి అన్నారుడబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కోసం 2000 మంది దరఖాస్తు చేసుకున్నప్పటికీఆన్లైన్లో లబ్ధిదారులుగా ఇల్లు ఉన్నట్టుగా చూపెడుతుండడం తో వారు నిరాశకు లోనవుతున్నారు ఉన్నారు. వివిధ సందేశాల్లో నిర్మాణంలో ఉన్న ఈ 1611 ఇళ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయలేదు అన్నారు2023 ఎన్నికలకు ముందు లబ్ధిదారులను గుర్తించి, ఇళ్లు మంజూరు చేశారు. మౌలిక వసతులు కల్పించకుండానే కేవలం ఎన్నికల్లో లబ్ది పొందేందుకు ఇల్లు మంజూరుచేశారు అన్నారుపదేళ్లు అధికారంలో ఉండి, ఇళ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయకపోవడం తో లబ్ధిదారులు త్రిశంకు స్వర్గం లో ఉన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి, మౌలిక వసతులు కల్పన పై నిధులు కేటాయించాలనిసీఎం దృష్టికి తీసుకెళ్లగా జిల్లా అధికారులు52 కోట్లు అవసరం అవుతాయని నివేదిక ప్రభుత్వానికి అందజేశారు అన్నారు. నిరుపేదల సంక్షేమానికి పాటు పడాలనే లక్ష్యం తో ప్రభుత్వం పని చేస్తుంది అన్నారుదాదాపు 100 ఇళ్లను లబ్ధిదారులకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా ఇళ్లు తొలగించడంతో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించాము పూర్తి అన్యాయం జరిగింది అన్నారుఎఫ్ బ్లాక్ ఒకే దగ్గర 10 ఎకరాలు స్థలం ఉంది ఆ స్థలాన్ని వినియోగించుకోవాలి అన్నారుఏవిధమైన కూల్చివేతలు లేకుండా 20 ఎకరాల స్థలం లభిస్తుంది దానిని సద్వినియోగం చేసుకోవాలన్నారుముందుగా నిరుపయోగంగా ఉన్నటువంటి స్థలాన్ని గుర్తించండి దానిని వాడుకోండి అన్నారుఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం లేఅవుట్ గుర్తించారు. లే అవుట్ లేకుండా డబుల్ రూమ్ ఇళ్ల నిర్మాణం చేపట్టారు ఇది ఎంతవరకు సమంజసం ఉన్నారునిర్మాణంలో ఉన్న ఇళ్లను పూర్తి చేసేందుకు నిధుల మంజూరుకు ప్రభుత్వ పరిశీలనలో ఉండగా ఇళ్లు కూల్చివేయడం ఏమిటి అని ప్రశ్నించారుతొలగించాల్సి న పరిస్థితి ఏర్పడితేలబ్ధిదారుడికి ప్రత్యామ్నాయంగా కేటాయింపు చేయాలి అన్నారురాష్ట్ర ప్రభుత్వం 48 వార్డులకు అదనంగా రెండు వార్డులు ఏర్పాటు చేయాలని సూచిస్తే, 48 వార్డులను 50 వార్డు కు చేశారు. మున్సిపల్ అధికారుల పని తీరు అర్థం కావడం లేదు అన్నారుడబుల్ బెడ్రూమ్ ఇళ్లు కేటాయించి 20 నెలలు గడుస్తుంది.. లబ్ధిదారులను తరలించలేకపోతున్నారు అన్నారుఅరకొర వసతులు ఉన్నా 25 శాతం మంది తరలి వెళ్లారు. మౌలిక వసతుల కల్పన తప్పనిసరిగా కల్పించాలి అను డిమాండ్ చేశారునిర్మాణం పూర్తి చేయబడి, ఉపయోగించునేందుకు సిద్ధం ఉన్న డబుల్ బెడ్రూమ్ బ్లాక్ లో తాత్కాలికంగా స్కూల్, హాస్పిటల్ ఏర్పాటు చేయవచ్చు అన్నారుటెండర్ అగ్రిమెంట్ లేకుండా వర్క్ ఆర్డర్ లేకుండా పనులు చేపట్టడం.. మున్సిపల్ కమిషనర్ ఎం చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ దృష్టికి సైతం తీసుకెళ్ళాను అట్టి వారిపై చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారుఇళ్ల కూల్చివేతల్లో కూడా గత పాలకుల పాలన కనపడుతుంది అన్నారుతక్షణమే జిల్లా కలెక్టర్ శాశ్వత నిర్మాణాల కోసం స్థలాన్ని గుర్తించి కేటాయించాలని పేర్కొన్నారు2000 ఇల్లు తొలగించి, డబుల్ బెడ్రూమ్ నిర్మించిన జాబితా లో అర్హత ప్రాధాన్యతగా మంజూరు చేయాలి. ఇళ్ల నిర్మాణాల కూల్చివేత బాధ్యుల పై చర్యలు తీసుకోవాలి అన్నారురాష్ట్రంలో ప్రాజెక్టు ల నిర్మాణం కోసం మినహా ఎక్కడా కూడా150 ఎకరాలు సేకరించింది లేదు.. కేవలం జగిత్యాల లో మాత్రమే ఇళ్ల నిర్మాణం కోసం గతంలో నేను సేకరించానని పేర్కొన్నారుడబల్ బెడ్రూమ్ ఇళ్ల నిర్మాణానికి 2000 ఇళ్ల నిర్మాణాల తొలగింపు లబ్ధిదారులకు తక్షణమే ఎవరికి కేటాయించని డబల్ బెడ్రూమ్ ఇళ్ల కేటాయింపు లో ప్రాధాన్యతా ఇవ్వాలి ఉన్నారుమౌలిక వసతుల కల్పన కోసం నిధులు కేటాయింపు కోసం సిఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని త్వరలో నిధులు ఇస్తామని పేర్కొన్నారని అన్నారు. ఇలా అన్యాయంగా ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుల ఇళ్లను కూల్చి వేయడం ఎలాంటి సమాచారం గానీ నోటీసులు గానీ ఇవ్వకుండా కూల్చివేయడం సరికాదని 2000 మంది ఇందిరమ్మ లబ్ధిదారులకు వెంటనే డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించాలని నిరుపేదలకు ఎలాంటి అన్యాయం జరగకుండా చూడాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బండ శంకర్ జగన్ నందయ్య విజయలక్ష్మి వనిత యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 41.88 కేజీల గంజాయి పట్టివేత

### ఆటోలో తరలిస్తుండగా పట్టుకున్న పెద్దపల్లి పోలీసులు
### గంజాయి, ఆటో సీజ్

పెద్దపల్లి, ప్రభాతవార్త

ఆటోలో తరలిస్తున్న 41.88 కేజీల గంజాయిని పెద్దపల్లి పోలీసులు పట్టుకున్నారు. ఆదివారం పెద్దపల్లి సిఐ కె.ప్రవీణ్ కుమార్, ఎస్ఐలు జె.లక్ష్మణ్ రావు, నరేష్, కోటేశ్వర్ సిబ్బందితో పట్టణ శివారలోని పట్టణ శివారులోని ఫ్లైఓవర్ వద్ద ఆదివారం తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో అటుగా వచ్చిన ఆటోలో తనిఖీలు నిర్వహిస్తుండగా గంజాయి లభ్యమైంది. గంజాయిని తరలిస్తున్న ములుగు జిల్లా ధర్మారావుపేటలో నివాసముండే అంగడి సాంబయ్యను అరెస్ట్ చేశారు. అతని వద్ద నుంచి రూ.21లక్షల విలువజేసే 41.88 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. సాంబయ్య బిల్డింగ్ సీలింగ్ పనులు చేస్తూ జీవిస్తున్నాడని, ఈ డబ్బులు తన అవసరాలకు, జల్సాలకు సరిపోక సులువుగా డబ్బుల సంపదిచాలనే ఉద్దేశంతో గత కొన్ని రోజులుగా ఒరిస్సాకు చెందిన రమేష్ అనే వ్యక్తి సహాయంతో ఛత్తీస్ఘడ్ రాష్ట్రం సుకుమా జిల్లా నుండి తక్కువ ధరకు గంజాయిని కొని ఆటో ఇంజన్ కింద భాగంలో ప్యాక్ చేసుకొని మంచిర్యాల ఏరియాలో అవసరమైన వారికి ఎక్కువ ధరలకు అమ్మడం అలవాటుగా చేసుకొన్నాడని తెలిపారు. ఈ క్రమంలో అదేవిధంగా ఆటోలో గంజాయి ప్యాకెట్లను ప్యాక్ చేసుకొని పోలీస్ నిఘా తప్పించుకుంటూ మంచిర్యాలకు వెళ్తుండగా, పెద్దపల్లి శివారులో ఫ్లై ఓవర్ దగ్గర తనిఖీల్లో పట్టుకున్నట్లు తెలిపారు. గంజాయితోపాటు టిఎస్ 24 టి 4820 నెంబర్ గల ఆటోను సీజ్ చేసినట్లు, ఒక మ్యుబెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. తనిఖీల్లో హెడ్ కానిస్టేబుల్ అనంత రెడ్డి, స్వామి, కానిస్టేబుల్స్ కె.ప్రభాకర్, కె.సతీష్, ఎన్.రాజు, ఎం.అనిల్ కుమార్ ఉన్నారు. ఈ సందర్భంగా సిఐ, ఎస్ఐలను, పోలీస్ సిబ్బందిని పెద్దపల్లి డిసిపి పి.కరుణాకర్ అభినందించారు.




## నేరాలు-దారుణాలు

## ఆర్థిక ఇబ్బందులు తాళలేక మున్సిపల్ కార్మికుడు ఆత్మహత్య

పెద్దపల్లి, ప్రభాతవార్త



ఆర్థిక ఇబ్బందులు తాళలేక పెద్దపల్లి మండలం రంగంపల్లి 10వ వార్డుకు చెందిన మామిడిపల్లి ప్రవీణ్ అనే పారిశుద్ధ్య కార్మికుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ప్రవీణ్ గత కొంత కాలంగా సుల్తానాబాద్ మున్సిపల్ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికునిగా విధులు నిర్వహిస్తున్నాడు. నిరుపేద కుటుంబానికి చెందిన ప్రవీణ్ ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతూ ఆందోళన చెందుతూ ఉండేవాడు. వచ్చే జీతంతో ఇల్లు గడవక, ఆర్థిక భారం మీద పడి, తీసుకున్న అప్పులు తీర్చలేక భయాందోళనకు గురై మూడు రోజుల క్రితం పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. దీంతో అతన్ని వరంగల్ ఎంజిఎం ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తుండగా, శనివారం పరిస్థితి విషమించి మృతి చెందాడు. నిరుపేద కుటుంబానికి చెందిన మామిడిపల్లి ప్రవీణ్ కుటుంబాన్ని అధికారులు ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు.

## రైలు ఢీకొని మహిళ మృతి

గోదావరిఖని, ప్రభాతవార్త



కుందనపల్లి రైల్వే గేట్ ద్వారా రైలు పట్టాలు దాటే క్రమంలో చెన్నై నుంచి న్యూఢల్లీకి వెళ్తున తమిళనాడు ఎక్స్ప్రెస్ ఢీకొని ఎన్టీపీసీ రిటైర్డు ఉద్యోగి సిరిశెట్టి నారా గౌడ్ సతీమణి సిరిశెట్టి లక్షి ్మ (62) మృతి చెందారు. కుందనపల్లి ఐటిసి ఇందిరమ్మ కాలనీలోని తన కూతర్ల ఇంటికి వెళ్లేందుకు ఇంటి నుంచి బయలు దేరి వెళ్లే మార్గంలో కుందనపల్లి రైల్వే గేట్ ద్వారా రైలు పట్టాలు దాటే క్రమంలో ఈ ప్రమాదం జరిగింది. మృతురాలికి ముగ్గురు కూతుర్లు ఉన్నారు. ఇద్దరు కూతుర్లు కుందనపల్లిలో ఉంటున్నారు. పెద్ద కూతురు పొన్నం పద్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు రామగుండం రైల్వే హెడ్ కానిస్టేబుల్ జి.తిరుపతి కేసు నమోదు చేసుకున్నారు.

## విద్యుత్ షాక్కు గురై మేక మృతి

ధర్మపురి, ప్రభాతవార్త



ధర్మపురి మండలం, నక్కల పేట గ్రామంలోని ఓ రైతుకు చెందిన మేక విద్యుత్ షాక్ కు గురై మృతి చెందింది. పెరుగు బుచ్చన్న అనే రైతుకు చెందిన మేక మేత కోసం గ్రామ శివారుకు వెళ్లగా అక్కడే ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ కు తాగడంతో విద్యుత్ షాక్ కు గురై మృతి చెందింది. తనకు నష్టపరిహారం చెల్లించాలని బాధితుడు బుచ్చన్న కొరుతున్నాడు. కాగా మండలం లోని వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లకు చుట్టూ కంచెలు ఏర్పాటు చేయకపోవడంతో తరచుగా మేకలు, గేదెలు మరణిస్తున్నాయి. విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లకు కంచెలు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## కుక్కల దాడిలో గొర్రెల మృతి

మేడిపల్లి, ప్రభాతవార్త :

మండలంలోని దమ్మన్నపేట గ్రామంలో ఆదివారం రోజు మామిడి శంకర్ కు చెందిన 18 గొర్రెలు కుక్కల దాడిలో మృతి చెందాయి. గొర్రెల యాజమానికి సుమారు రెండు లక్షల నష్టం కలిగింది. నష్టపోయిన యాజమానిని ప్రభుత్వం ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలని వేడుకున్నాడు.



# పేద ప్రజలపై మాట తప్పిన ఎమ్మెల్యే సంజయ్

**-మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని**
**అప్పుల కుప్పగా చేసింది కల్వకుంట్ల కుటుంబమే**

కోరుట్ల, ప్రభాతవార్త :



ఎన్నికల సమయంలో కల్వకుంట్ల సంజయ్ పేద ప్రజల కోసం ఐదు రూపాయల భోజనం ఏర్పాటు చేస్తానని చెప్పి తీరా ఎన్నికల్లో గెలిచాక అట్టి హామీని మరిచాడని కోరుట్ల సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. స్థానిక జువ్వాడి భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేసింది కల్వకుంట్ల కుటుంబమేనని ఎద్దేవా చేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు కోరుట్ల, మెట్పల్లి పట్టణాలలో ప్రస్తుత కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు లు నిరుపేదల సంక్షేమార్థం ఐదు రూపాయలకే భోజనాన్ని ఏర్పాటు చేశారు ఆనాడు వారు మాట్లాడుతూ పెట్టి ఐదు రూపాయల భోజనం నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందన్నారు కానీ ఎన్నికల్లో గెలుపొందాక ఐదు రూపాయల భోజనాన్ని విస్మరించారన్నారు. సంజయ్ ఎమ్మెల్యేగా గెలిచి సుమారు 20 నెలల గడుస్తున్నా, మీకు పేదలు కనిపించడం లేదా ఎందుకు ఐదు రూపాయల భోజనాన్ని కొనసాగించడం లేదని ప్రశ్నించారు. కేవలం ఎన్నికల ట్రెండ్ కోసమే ఐదు రూపాయల భోజనం ఏర్పాటు చేశారని ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని కోరారు. ఎన్నికల్లో గెలిచిన తర్వాత ప్రజ సమస్యల పరిష్కారం కోసమే మార్నింగ్ వాక్ చేస్తున్నానని చెప్పిన ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ప్రస్తుతం ఎందుకు కొనసాగించడం లేదో సమాధానం చెప్పాలన్నారు. గత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో 33 శాతం ఉన్న బీసీ రిజర్వేషన్ను టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చాక 23 శాతం రిజర్వేషన్ చేసిన విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు అభివృద్ధి సంక్షేమం కోసం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై లేనిపోని అవాక్కులు చవాక్కులు మాట్లాడడం సరికాదన్నారు. మీకు ప్రతిపక్ష హోదా ఇచ్చింది ప్రజా సమస్యలపై పోరాడాలి తప్ప ప్రజా అభివృద్ధి సంక్షేమం కోసం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి పై ప్రెస్ మీట్ పెట్టి లేనిపోని కల్లబొల్లి మాటలతో ప్రజలను పక్కదారి పట్టించడం సమంజసం కాదన్నారు ఇప్పటికైనా ప్రజా అభివృద్ధి సంక్షేమంపై దృష్టి సారించాలని కోరారు పాడి కౌశిక్ రెడ్డి నీవు గత అసెంబ్లీ ఎన్నికల్లో నీ భార్య పిల్లలతో ప్రచారంలో నన్ను గెలిపించకపోతే నాకు మరణమే శరణ్యం అన్న నీవు ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురించి మాట్లాడే అర్హత లేదన్నారు కాలేశ్వరం ప్రాజెక్టులో మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు 100 కోట్ల బినామీ పని చేసిన విషయం వాస్తవం కాదా చెప్పాలన్నారు. ఖాదీ బోర్డు భూములను తమ పార్టీ నేతలకు మార్కెట్ వ్యాల్యూ కంటే తక్కువ రేటుకు కట్టబెట్టిన మాట వాస్తవం కాదా చెప్పాలన్నారు. మెట్పల్లి ఖాదీ బోర్డు భూమీ లో ఉన్న పెట్రోల్ బంక్ లీజు విషయంలో కానీ అక్కడ ఉన్న కమర్షియల్ కాంప్లెక్స్ ల విషయంలో కానీ మీ కమిషన్ల వాటా ఎంతనో ప్రజలందరికీ తెలుసునని ఇప్పటికైనా ప్రజాభివృద్ధి సంక్షేమంపై దృష్టి సారించాలని కోరారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాడు 16 వేల కోట్ల మిగులు బడ్జెట్ గా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని 8 వేల కోట్ల రూపాయల అప్పుల రాష్ట్రంగా చేశారని అట్టి అప్పులకు ప్రతి నెల 6 వేల కోట్ల రూపాయలు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మిత్తి రూపకంగా చెల్లిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని తప్పకుండా నెరవేరుస్తుందని మహాలక్ష్మి ్మ పథకం 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం గత పది సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వం చేయలేని నిరుపేదలకు రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు పంపిణీ చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, యువజన కాంగ్రెస్ కోరుట్ల నియోజకవర్గ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎంఏ నయీమ్,యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు రిజ్వాన్ పాషా, వెంకటేశ్వర దేవాలయ అధ్యక్షులు ఎతిరాజం నర్సయ్య, పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఏ ఆర్ అక్బర్, నజ్జు, చిట్యాల లక్ష్మీ ్మనారాయణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వాసిద్, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# కోరుట్ల వార్త



## ఎస్ఎస్ హోం అప్లయన్స్ నూతన షాప్ ప్రారంభం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణ ప్రధాన రహదారి హాజీపూర్ ఆఫ్ ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్ఎస్ హోమ్ అప్లైయన్స్ ఫ్యాక్టరీ అప్లై నూతన షాప్ను కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావులు ప్రారంభించారు. ఈ సందర్భంగా విచ్చేసిన జువ్వాడి బ్రదర్స్ ను ఎస్ ఎస్ హోం అప్లయన్స్ నిర్వాహకులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు, ఎస్ ఎస్ నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ అవగాహన సదస్సును విజయవంతం చేయాలి

కోరుట్ల, ప్రభాతవార్త :



భారత రాజ్యాంగం దాని పూర్వాపరాలు అనే అంశంపై కోరుట్ల లో ఆగస్టు 10న సినారె కళాభవన్లో జగిత్యాల జిల్లా స్థాయి అవగాహన సదస్సును ఏర్పాటు చేసినట్లు, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వామపక్ష, పూలే అంబేద్కర్, మైనారిటీ, ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు పిలుపునిచ్చారు.ఆదివారం సి. ప్రభాకర్ భవన్లో జరిగిన సన్నాహక సమావేశంలో సదస్సు నిర్వహకులు మాట్లాడుతూ భారత రాజ్యాంగం కాపాడుకోవడంతో పాటు దాని ఫలాలు అన్ని వర్గాలకు అందాలని మరియు విద్యార్థి దశ నుండే రాజ్యాంగం పై అవగాహన పెంచాలంటే విద్యార్థుల పాఠ్యపుస్తకాల్లో రాజ్యాంగాన్ని చేర్పించాలనే ప్రధాన లక్ష ్యంతో ఈ జిల్లా సదస్సును నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు, రైతులు, కార్మికులు, మహిళలు, మేధావులు పెద్ద సంఖ్యలో హాజరై సదస్సును విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో నిర్వహణ కమిటీ నాయకులు చెన్న విశ్వనాథం, డాక్టర్ పేట భాస్కర్, సుతారి రాములు,చింత భూమేశ్వర్, ఎం డి ఇలాయిస్ ఖాన్, రాసకొండ పెద్ద దేవయ్య, బెజ్జెరపు ప్రెమ్ సాగర్, వెల్పుల ప్రమోద్, కాయితి శంకర్, కుంసం శంకర్, ఎల్ల పోశయ్య, ఎం డి సమీర్, గని, బండ్ల గంగాధర్,రాజం తదితరులు ు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న గల్ఫ్ కాంగ్రెస్ అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి

భీమారం, ప్రభాతవార్త :



భీమారం గ్రామానికి చెందిన బద్ధి హనుమంత్ కుమారుడు దశరథ్ వివాహ వేడుకల్లో గల్ఫ్ కాంగ్రెస్ అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట నాయకులు బక్కురి నరేష్, ఏనుగంటి హరీష్, చెక్కపెల్లి సంజీవ్ తదితరులున్నారు..

## స్వర్ణ గిరి దేవాలయంలో పూజలు నిర్వహించిన మాజీ మంత్రి రాజేశం గౌడ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



శ్రీ స్వర్ణగిరి దేవస్థాన ప్రాంగణంలో "హరిహర పంచాలు" (ధోతి సమారంభం) కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో చిన్నారులు శ్రీ హృషీకేష్ మరియు శ్రీ శివేష్ తమ జీవితంలో కొత్త దశను ప్రారంభించడాన్ని పురస్కరించుకుని, ఈ ధార్మిక కార్యక్రమం ఘనంగా జరగింది. ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా మాజీ మంత్రివర్యులు శ్రీ జి. రాజేశం గౌడ్ కుటుంబ సమేతంగా మరియు మాజీ న్యాయమూర్తి శ్రీ బలరాం కుటుంబ సమేతంగా హాజరై, చిన్నారులను ఆశీర్వదించారు. అనంతరం వారు స్వర్ణగిరి దేవాలయాన్ని దర్శించుకుని స్వామివారి ఆశీస్సులు పొందారు. ఆలయ పూజారుల ఆధ్వర్యంలో వేద ఆశీర్వచనాలు చేయబడ్డాయి. ఈ పావన సందర్భాన్ని పలువురు భక్తులు, కుటుంబ సభ్యులు, మిత్రులు హర్షోత్సాహాలతో ప్రక్షి ంచారు.

## ఇందిరమ్మ ఇల్లు కూల్చిన వారిపై చర్యలు తీసుకోవాలి ముఖ్యమంత్రి లేఖ రాసిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

వివిధ దశల్లో నిర్మాణాలు చేపట్టబడి ఉన్నటువంటి ఇందిరమ్మ ఇండ్ల తొలగింపు పట్ల విచారణ, చర్యల తీసుకోవాల్సిందిగా ఆదివారం తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి లేఖ రాసిన మాజీ మంత్రి జీవన్ రెడ్డిసందర్భంగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూఉమ్మడి రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా జగిత్యాల పట్టణాన్ని ఆదర్శంగా నిలిపేవిధంగా ఇండ్లు లేని నిరుపేదలందరికి గృహ వసతి సౌకర్యం కల్పించబడేవిధంగా మల్యాల రెవెన్యూ మండలంలోని నూక పెల్లి రెవెన్యూ గ్రామ పరిధిలో అందుబాటులో ఉన్నటువంటి ప్రభుత్వ స్థలానికి తోడు దాదాపు 150 ఎకరాలు ప్రైవేట్ ల్యాండ్ భూసేకరణ చేసి, దాదాపు 4000 పైగా ఇండ్లు లేని నిరుపేదలను గుర్తించి వారికి లే ఔట్ తో కూడుకొనిన తలా 100 చదరపు గజాల స్థలాన్ని కల్పించటముతోపాటు వారికందరికి ప్రభుత్వపరంగా ఇందిరమ్మ హౌసింగ్ మంజూరి చేయటంతోపాటు అట్టి లబ్దిదారులందరు నిర్మాణాలు చేపట్టి వివిధ దశల్లో కొన్ని బేస్మెంట్ లెవెల్ కొన్ని లెంటల్ లెవెల్ కొన్ని రూఫ్ లెవెల్లో ఉన్న పరిస్థితులలో రాష్ట్ర విభజనతో ప్రభుత్వంలో మార్పు రావటంతో ఇట్టి వివిధ దశల్లో ఉన్న నిర్మాణాలు అన్ని అర్ధాంతరంగా నిలిపివేసి దాదాపు 2000 నిర్మాణాలను తొలగించి వాటి స్థానాన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పథకాన్ని చేపట్టడంతో అట్టి లబ్ధిదారులందరు కూడా వారికి తిరిగి ప్రభుత్వం ద్వారా ఇట్టి డబుల్ బెడ్ రూమ్ పథకంలో మంజూరి లేక ప్రభుత్వం నుండి ఏవిధమైన సహకారం లభించక నిరాశ నిస్పృహలకు గురికావటం జరిగిందన్నారు.

# యువ చైతన్య యూత్ వార్షికోత్సవం సందర్భంగా సేవా కార్యక్రమం

బీర్ పూర్ ప్రభాతవార్త





జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల కేంద్రానికి చెందిన యువ చైతన్య యూత్ సభ్యులు తమ యూత్ స్థాపించి పది సంవత్సరాలు విజయవంతంగా పూర్తి అయిన సందర్భంగా యూత్ వార్షికోత్సవం సామాజిక సేవా కార్యక్రమాలతో ఘనంగా జరుపుకున్నారు. యువ చైతన్య యూత్ వార్షికోత్సవం సందర్భంగా బీర్పూర్ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబం పూదూరి జ్యోతి భర్త బాపన్న కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో చనిపోవడంతో వారి కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులను ఎదుర్కొంటూ సమస్యలతో సతమతమవుతున్నారని వారి కుటుంబ దీన పరిస్థితిని తెలుసుకున్న యూత్ సభ్యులు తమ యూత్ వార్షికోత్సవం సందర్భంగా వారి కుటుంబానికి ఒక నెలకు సరిపడా నిత్యవసర వస్తువులు సరుకులు, కొంత నగదును వారి కుటుంబానికి సహకారిగా అందజేసినట్టు తెలిపారు. ప్రస్తుతం ఉన్న కాలంలో యువత అంటే తమ ఎంజాయ్మెంట్ చూసుకోకుండా గ్రామంలో ఎలాంటి సమస్య ఉన్న ఎలాంటి నిరుపేద కుటుంబాలకు కష్టం వచ్చినా మేమున్నాము అండగా ఉంటామని ధైర్యం చెబుతూ గత పది సంవత్సరాలుగా నిర్విరమంగా సేవలు చేస్తూ తప్పు చేసిన వారు ఎంతటి వారైనా గ్రామ అభివృద్ధి కోసం ప్రశ్నిస్తూ గ్రామ బాగు కోసం కష్టపడుతున్న యువత కృషిని గ్రామస్తులు మండలంలోని తోటి యువజన నాయకులు అభినందించారు. 10 సంవత్సరాల ప్రయాణం ఇలాగే సాగాలని భవిష్యత్తులో మరిన్ని మంచి సేవలతో తమ సేవలను గ్రామం తో పాటు మండలంలో కూడా విస్తరించాలని మండలంలోని ఇతర గ్రామాల యువకులు, యూత్ నాయకులు యువచైతన్య యూత్ సేవలను అభినందిస్తూ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. యూత్ వార్షికోత్సవ సంబరాల్లో భాగంగా బీర్పూర్ గ్రామంలోని యువ చైతన్య యూత్ సభ్యులు నరసింహస్వామి కళ్యాణం మండపంలో కలుసుకొని వార్షికోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకొని భవిష్యత్తులో ఆచరించవలసిన విధివిధానాలను చేయవలసిన సేవా కార్యక్రమాలను ముందుకు ఎలా సాగాలని విశాల గురించి చర్చించినట్లు తెలిపారు.

# జగిత్యాల వార్త

## హైదరాబాదులో నర్సింహులపల్లె యువకుడి ఆర్ట్ పెయింటింగ్ ప్రదర్శన

బీర్ పూర్ ప్రభాతవార్త



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం నర్సింహులపల్లె గ్రామానికి చెందిన యువకుడు మెరుగు కార్తీక్ వేసిన రెండు చిత్రాలను హైదరాబాద్ లో మాదాపూర్ లోని రాష్ట్ర ఆర్ట్ గ్యాలరీ లో జులై 26,27 తేదీలలో రెండు రోజుల పాటు కొనసాగతున్న ఆర్ట్ పెయింటింగ్ ప్రదర్శనలో భాగంగా ప్రదర్శనలో ఏర్పాటు చేసి వాటి విశిష్టతను సందర్శకులకు వివరించారు. ఈ సందర్భంగా ఆర్టిస్ట్ కార్తీక్ మాట్లాడుతూ ప్రతి ఆర్ట్ లో ఒక స్టోరీని చెప్పేవిధంగా డ్రాయింగ్ వేయడం ఇష్టం అని, ఇలా తన కళ ప్రదర్శించడం చాలా ఆనందంగా ఉంది అని తెలియజేసారు. మారుమూల పల్లెటూరికి చెందిన యువకుడు మెరుగు కార్తీక్ తన ప్రతిభతో సత్తా చాటడం అభినందించ దాగిన విషమని రాష్ట్రస్థాయిలో తమ గ్రామ పేరు ఆర్ట్ గ్యాలరీలో కనిపించే విధంగా చేసినటువంటి కార్తీక్ ను గ్రామస్తులు తోటి యువకులు స్నేహితులు మాజీ ప్రజాప్రతినిధులు అభినందనలతో ముంచేత్తారు.

## బీ.ఆర్.ఎస్ ముఖ్య కార్యకర్తల సన్నహాక సమావేశం

బీర్పూర్ ప్రభాతవార్త



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలో పలు గ్రామాలలో మాజీ జడ్పీటీసీ కొలుముల రమణ ఆధ్వర్యంలో మంగేలా రంగసాగర్ చర్లపల్లి, కండ్లపల్లి ,ఎంపిటీసీ పరిధిలో ముక్య కార్యకర్తల సన్నాహక సమావేశం నిర్వహించినట్టు తెలిపారు. ఈ సమావేశంలో భాగంగా రమణ మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్ లో గెలుపే లక్ష్యం గా ప్రతి కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని మండలంలో అన్ని ఎంపీటీసీ,జడ్పీటీసీ స్థానాలు కైవసం చేసుకోవాలని, బీఆర్ఎస్ పార్టీ 10 సంవత్సరాల కాలంలో చేసినటువంటి పనులను సాధించిన ఘనతలను రైతులకు ప్రజలకు తెలియజెప్పాలని, తెలంగాణ రాష్ట్రం కోసం కృషిచేసిన పార్టీ అని ప్రజల్లోకి బలంగా తీసుకవెళ్లాలని, మన రాష్ట్రం మన అభివృద్ధి అని తెలంగాణ ప్రజల కోసం పోరాడేది బీ.ఆర్.ఎస్ పార్టీ మాత్రమేనని ప్రజలలోకి బలంగా తీసుకువెళ్లాలని తెలిపారు. ప్రజలలో బీఆర్ఎస్ పార్టీ పై ఉన్న అభిమానం ఏమాత్రం తగ్గలేదని మళ్లీ బీఆర్ఎస్ పార్టీ పాలనే కావాలని ప్రజలు బలంగా కోరుకుంటున్నారని ప్రజలతో మమేకమైతే స్థానిక సంస్థల ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధించడం పెద్ద కష్టం కాదని ప్రతి ఒక్క కార్యకర్త విజయం కోసం కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ మండల అధ్యక్షులు నేరెళ్ల సుమన్, గ్రామ అధ్యక్షులు కొమురవెల్లి హరినాయక్ లక్ష్మణ్ మల్లేశం కార్యకర్తలు భానుతేజ వెలుపుల రాజేష్ సురేష్ నాయక్ రాస శంకర్ శేఖర్ నారాయణ వెంకటేష్ రాజమౌళి ముత్తయ్య కుమార్ సత్తన్న మహేష్ లచ్చన్న రమేష్ ఎల్లయ్య అంజన్న మల్లయ్య తదితర కార్యకర్తలు పాల్గొన్నారు

## ఉద్యోగ విరమణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త





జగిత్యాల మండలం రూరల్ పోరండ్ల గ్రామ ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు ఎన్నం రామ్ రెడ్డి పదవి విరమణ కార్యక్రమానికి హాజరై శుభాకాంక్షలు తెలిపి అనంతరం జగిత్యాల మండలం మోతే గ్రామ ప్రధాన ఉపాధ్యాయురాలు కర్ణబత్తుల శశికళ వేణుగోపాల్ పదవి విరమణ కార్యక్రమానికి హాజరై శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ఉపాధ్యాయులుగా వారు చేసిన సేవలను ప్రశంసించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## రైతుబీమా పథకంలో సీనియర్ సిటిజెన్లనూ చేర్చాలి

### సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



రైతు బీమా పథకంలో సీనియర్ సిటీజేన్స్ రైతులను సైతం చేర్చాలని తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ ప్రభుత్వంను కోరారు.ఆదివారం జిల్లా కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రైతు భరోసా పోర్టల్ ప్రకారం జగిత్యాల జిల్లాలో 2.48 మంది రైతులున్నారని,కాగా రైతు బీమా పథకంలో మాత్రం ఆ సంఖ్య చాలా తక్కువగా ఉందన్నారు..జిల్లాలో ఏటా రైతు బీమా పథకంలో 19 ఏళ్ల నుంచి 59 ఏళ్ల వరకున్న రైతులే అర్హులు కాగా 60 నుంచి 80 ఏళ్ల వరకున్న సీనియర్ సిటిజెన్లయిన రైతులను సైతం ఈ సారి చేర్చేలా చర్యలు తీసుకుంటే రైతులకు న్యాయం జరుగుతుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు వినతిపత్రం సమర్పించామన్నారు.ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,ఉపాధ్యక్షులుపి.సి.హన్మంత రెడ్డి,ఎం.డి.యాకూబ్,కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు,ఆర్గనైజింగ్ కార్యదర్శి పి.ఆశోక్ రావు, కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం,సంయుక్త కార్యదర్శులు రాజ్ గోపాల్ చారి,దిండిగాల విఠల్,రైతు నాయకురాళ్ళు జలజ,విజయలక్ష్మి ,తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డిలో గిరిజన ఆదివాసి శిక్షణ తరగతులు

-గుగులోతు వెంకట్‌నాయక్

*మహబూబాబాద్ అగ్రికల్చర్,జూలై27,ప్రభాతవార్త:*

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కామారెడ్డిలో తెలంగాణ రాష్ట్ర టీపీసీసీ ఎస్టీ సెల్ రాష్ట్ర చైర్మన్ తేజావత్ బెల్లయ్యానాయక్ ఆధ్వర్యంలో ఈ నెల 29,30,31తేదీల్లో శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని టీపీసీసీ కాంగ్రెస్ రాష్ట్ర ఆదివాసి రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్‌నాయక్ తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ గిరిజన ఆదివాసి శిక్షణ తరగతులకు సెలక్షన్ అయిన వారు మూడు రోజుల పాటు నిర్వహించే శిక్షణ తరగతులకు హాజరుకావాలని కోరారు. ఈ శిక్షణ తరగతులకు తెలంగాణ పిసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్, ఇంచార్జ్ మంత్రి సీతక్క, ఆలిండియా కాంగ్రెస్ ఆదివాసి అధ్యక్షులు, గిరిజన ఆదివాసి ఎమ్మెల్యేలు, ఎంపిలు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ తరగతుల్లో ఆదివాసీలకు గత ప్రభుత్వంలో ఆదివాసీలపై జరిగిన నష్టంతో పాటు నేటి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగే అభివృద్ధి సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు.

## ప్రభుత్వ ఉపాధ్యాయుడు సస్పెన్షన్

*గార్ల,జూలై27,ప్రభాతవార్త:*

మండలంలోని ముల్కనూరు పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ధరావత్ నరేష్ తనపై క్రి మినల్ కేసు ఉన్న విషయాన్ని దాచిపెట్టి ప్రభుత్వ ఉద్యోగం పొందడంతో మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్ ఆదేశాల మేరకు మండల ఎంఈవో మంకిడి వీరభద్రరావు ప్రభుత్వ ఉపాధ్యాయుడు నరేష్‌ను సస్పెండ్ చేశారు.

## కరాటే పోటీలో సత్తా చాటిన విద్యార్థులు

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



తమిళనాడు రాష్ట్రంలోని పాండిచ్చేరిలో ఆదివారం జరిగిన ఆల్ ఇండియా ఛాంపియన్షిప్ కరాటే పోటీలలో జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం నుంచి కరాటే మాస్టర్ పసునూరి అవినాష్ ఆధ్వర్యంలో కరాటే విద్యార్థులు పాల్గొన్నారు. కటాస్ స్పారింగ్ విభాగంలో మండల కేంద్రానికి చెందిన కుంట మధుశాలిని గౌడ్ అండర్ 21 ఇయర్స్ విభాగంలో ప్రథమ స్థానం గెలుపొందగా, అండర్ 12 ఇయర్స్ విభాగంలో దండిక వికాస్ ద్వితీయ స్థానములో నిలిచారు. కరాటేలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ట్రోఫీలను ప్రశంస పత్రాలను ఛాంపియన్షిప్ కరాటే ఆర్గనైజేషన్ నిర్వాహకులు అందజేశారు. కాగా ఆల్ ఇండియా ఛాంపియన్షిప్ పోటీలకు వివిధ రాష్ట్రాల నుంచి 1500 ల మంది కరాటే విద్యార్థులు పాల్గొన్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల డిస్ట్రిక్ట్ ఇన్స్ట్రక్టర్ మాస్టర్ పసునూరి అవినాష్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. గెలుపొందిన విద్యార్థులను గ్రామస్తులు పలువురు అభినందించారు.

## చిన్ననాటి స్నేహితుడికి ఆపన్నహస్తం అందించిన స్నేహితులు

### -- స్నేహితుడి కూతురి పేరిట డిపాజిట్

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:



తమతో పాటు చిన్నప్పటి నుండి కలిసి మెలిసి ఉన్న స్నేహితుడు నిజ జీవితంలో భార్యను కోల్పోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్న ఆ కుటుంబానికి స్నేహితులందరూ మేమున్నామంటూ ఆపన్నహస్తం అందజేశారు. జమ్మికుంట మండలంలోని కోరపల్లి ప్రభుత్వ పాఠశాలలో 1996-97 విద్యా సంవత్సరంలో విద్య నేర్చుకున్న చిన్ననాటి స్నేహితులందరూ కలిసి అదే పాఠశాలలో విద్యనభ్యసించిన స్నేహితుడికి అండగా నిలిచారు. ముత్యాల అశోక్ అతని భార్య ముత్యాల అనిత అనారోగ్యంతో ఇటీవల కాలంలో మృతి చెందింది. వారికి కూతురు ముత్యం మాన్య ఉంది. ఆర్థిక పరిస్థితులతో కొట్టుమిట్టాడుతున్న ముత్యాల అశోక్ కు అండగా తనతో పాటు చదువుకున్న తోటి విద్యార్థులు అందరూ కలిసి 20 వేల 116 రూపాయలను అశోక్ కూతురు మాన్య పేరిట సుకన్యా పథకం కింద డిపాజిట్ చేశారు. ఈ పత్రాలను జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం నాగూర్లపల్లి గ్రామంలో ఉంటున్న మిత్రుడికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సందీప్ కుమార్ శ్రీనివాస్ రెడ్డి, వెంకటేష్, రాంబాబు, తిరుపతి, శ్రీనివాసరావు, సదానందం రాజు, మొగిళి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త :



కాంగ్రెస్ సేవల ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సేవాదళ్ పిసిసి సేవాదళ్ విభాగం రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణం లో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జి జువ్వడి నర్సింగరావు ముఖ్యఅతిథిగా హాజరై జెండా ఆవిష్కరించారు అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు ప్రభుత్వం అండగా ఉంటుందని పేర్కొన్నారు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కాపాడుకోవడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు నాయిని సురేష్ గౌడ్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, మాజీ జెడ్పిటిసి ఆకుల లింగారెడ్డి, మాజీ జెడ్పిటిసి కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు జలపతి రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు నునుగొండ నరేష్, ఎం ఏ ముఖీమ్, ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షుడు గూడ శ్రీకాంత్ రెడ్డి, కౌన్సిలర్లు యామ రాజయ్య, ఎర్రోళ్ల హనుమాన్లు, బెజ్జార శ్రీనివాస్, అబ్దుల్ ఆఫీస్, యూత్ కాంగ్రెస్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీతంపేటలో అనేక సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం

### - కాంగ్రెస్ నాయకుడు ఇండ్ల సది

ముత్తారం, ప్రభాతవార్త



ముత్తారం మండలంలోని సీతంపేటలో అనేక సమస్యలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కాంగ్రెస్ నాయకుడు ఇండ్ల సది అన్నారు. గత 18 నెలల నుంచి గ్రామాల్లో సమస్యలు ఎక్కడికక్కడ కుంటుపడ్డాయని తెలిపారు. పగలు వీధి దీపాలు వెలుగుతున్నాయని, రాత్రి సమయాల్లో వెలగడం లేదని, దీంతో అనేక అవస్థలు పడుతున్నామని అన్నారు. మురికి కాలువల్లో మురుగు నీరు నిండి దోమలు పెరిగి విష జ్వరాల భారీన పడుతున్నామని అన్నారు. గ్రామం నుంచి వెళ్తున్న కెనాల్‌లోని మట్టి పూడిక తీయకపోవడం వల్ల చెత్తా చెదారం నిండుక పోయి మురికి నీరు నిల్వ ఉండి, వాటి వలన విపరీతమైన దుర్వాసన వస్తుందని, దోమలు వృద్ధి చెందుతున్నాయని, దీంతో అనారోగ్యాల భారన పడుతున్నామని తెలిపారు. సమస్యలపై ఎంపిడిఓకు సమాచారం అందించిన ఎలాంటి స్పందన లేదని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించిన గ్రామంలో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించాలని ముక్త కంఠంతో కోరారు.

## ఆగస్టు 15 వరకు పెండింగ్ బిల్లులు చెల్లించకుంటే ఉద్యమిస్తాం

### పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు గుండు లక్ష్మణ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ప్రభుత్వానికి ఉద్యోగ సంఘాలకు మధ్య జరిగిన ఒప్పందం ప్రకారం దాదాపు 9000 కోట్ల రూపాయలు పెండింగ్ బిల్లులు నెలకు 700 కోట్ల చొప్పున చెల్లిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది కానీ రెండు నెలలు గడుస్తున్న కేవలం 150 కోట్లు చెల్లించిందని ఆగస్టు 15 వరకు మిగతా పెండింగ్ బిల్లులు చెల్లించకపోతే ఉద్యమిస్తామని పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు గుండు లక్ష్మణ్ అన్నారు ఆదివారం బండారి గార్డెన్స్ జగిత్యాల్ లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మోతే ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు కర్ణబత్తుల శశికళ వేణుగోపాల్ పదవి విరమణ సన్మాన మహోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడుతూ ప్రభుత్వం గత ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన విధంగా సిపిఎస్ ను రద్దు చేయాలని అదే విధంగా హెల్త్ స్కీమును అమలు చేయాలని వారు అన్నారు కౌన్సిలింగ్ విధానం తీసుకొచ్చిన ఘనత పి ఆర్ టి యు దే అని అన్నారు జీవో నెంబర్ 40 ద్వారా ప్రధానోపాధ్యాయులకు మరియు మండల విద్యాధికారులకు అధికారాలు ఇప్పిచ్చిన చరిత్ర పి ఆర్ టి యు దే అని వారన్నారు ఈ కార్యక్రమానికి మరో ముఖ్యఅతిథిగా హాజరైన వంగ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల జీవన ప్రమాణాలు పెంపు మరియు అప్రెంటిషిప్ విధానాన్ని రద్దు చేసిన ఘనత పి ఆర్ టి యు దే ఆని వారన్నారు ఈ కార్యక్రమానికి మరో ముఖ్యఅతిథి జిల్లా విద్యాధికారి రాము గారు మాట్లాడుతూ ఉద్యోగంలో ఉన్నప్పుడే ఉత్తమ సేవలు చేస్తేనే గుర్తింపు వస్తుందని వారన్నారు ఈ సందర్భంగా వారు శశికళ గారి సేవలను కొనియాడరు అనంతరం శశికళ గారిని ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనంద్ రావు ప్రధాన కార్యదర్శి యాల్ల అమర్నాథ్ రెడ్డి మండల విద్యాధికారి చంద్రకళ పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు సుజాత పంచాయతీరాజ్ ఉపాధ్యాయ మాసపత్రిక సంపాదప వర్గ సభ్యులు అబ్దుల్ జమీల్ పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర మహిళ అసోసియేట్ అధ్యక్షరాలు జమున మాజీ సర్పంచ్ స్వప్న మాజీ ఎంపీటీసీ శేఖర్ రెడ్డి అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ లత ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# మెట్‌పల్లి వార్త

## గ్రామాల్లో పడకెక్కిన పారిశుధ్యం

### -మాజీ సర్పంచ్ సాగర్

ఇబ్రహీంపట్నం-ప్రభాతవార్త:



మండలంలో పారిశుధ్యం అస్తవ్యస్తంగా తయారయ్యింది. వర్షాకాలం మొదలై నెలలు గడుస్తున్న వర్షపు నీరు ఎక్కడికక్కడ ఆగి మోరీలు తీసే దుస్తితి లేక పచ్చని గ్రామాలుగా, ఆరోగ్య ఉన్న గ్రామాలు నేడు పారిశుధ్యం సీజనల్ వ్యాధులు సంభవిస్తు ఇబ్బందులకు గురవుతున్నాయి. గ్రామాల్లో కనీసం పారిశుధ్యం పట్టించు కోకుండా ప్రజలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని తాజా మాజీ సర్పంచ్ ప్రముఖ న్యాయవాది, సంగం సాగర్ ఆరోపించారు.. ప్రభుత్వం ఏర్పడి గత 19 నెలల అవుతున్న గ్రామాల్లో కనీస నిధులు ఇవ్వక ప్రజల అన్ని సౌకర్యాలు అసౌకర్యంగా మారాయని ఆరోపించారు. గత ప్రభుత్వం చెత్తను సేకరించినందుకు ఇచ్చిన ట్రాక్టర్లు నిధులు లేక ఎక్కడిక్కడ ఉండటం వాటిని నడిపే పరిస్థితే లేదని పంచాయతీలకు డబ్బులు ఇవ్వక ఈ దుస్తితి ఏర్పడిందని, అంతే కాకుండా గ్రామాల్లో పెరుగుతున్న డెంగ్యూ, మలేరియా లాంటి వ్యాధులను అరికట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో కరోనా కాలంలో కూడా వ్యాధిని అరికట్టిందని ఈ ప్రభుత్వంలో కనీస సాధారణ వ్యాధులు రాకుండా చూసే పరిస్థితి లేకపోవడం దారుణం అని ఆరోపించారు. ఇప్పటికైనా గ్రామాల్లో పారిశుధ్యం పనులు పూర్తి చేసి ప్రజలను రోగాల బారి నుండి పడకుండా చూడాలని కోరారు.

## శ్రావణ మాస పూజలకు సర్వం సిద్ధం

### -మల్లాపూర్ కొండపై ముస్తాబైన కనకసోమేశ్వర ఆలయం

మల్లాపూర్, ప్రభాతవార్త:





మల్లాపూర్ మండల కేంద్రం లోని అత్యంత ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం శ్రీ కనక సోమేశ్వర దేవాలయంలో ప్రతి సంవత్సరం శ్రావణమాసంలో నాలుగు సోమవారాలు భక్తులు మొక్కులు చెల్లించుకోవడానికి అధిక సంఖ్యలో పిల్లాపాపలతో కుటుంబంతో సహా దర్శించు కుంటారు. ఈకనక సోమేశ్వర దేవాలయానికి ఉమ్మడి కరీం నగర్, అదిలాబాద్, నిజామా బాద్ జిల్లాల నుండి భక్తులు వేలాది సంఖ్యలో పాల్గొని కనక సోమేశ్వరునికి అత్యంత ప్రీతిపాతమైన వరద పాశం సమర్పించి కోనేటి నుండి నీరును తీసుకెళ్లి వారి పంట పొలాల్లో చల్లుకుంటే పంటలు బాగా పండుతాయి అని భక్తుల అపార నమ్మకం. కనక సోమేశ్వర దేవాలయం గుట్ట కింద కొండపైకి వెళ్లి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించబడుతుందని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా దేవాలయ కమిటీ చైర్మన్ సంఘ రాజన్న, కమిటీ సభ్యులు కోరారు.

# సిరిసిల్ల వార్త



## నిరుపేదలకు భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*

నిరుపేదలకు భరోసా కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హమీద్ అన్నారు. గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు గంభీరావుపేట మండలంలో కూలిన ఇండ్లను తహసిల్దార్ మారుతి రెడ్డి తో కలిసి ఆదివారం పరిశీలించారు. భారీ వర్షాలకు మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాలలో కూలిన పెంకుటి ఇండ్లను పరిశీలించి వారికి తక్షణ సాయం అందించారు. ఈ సందర్భంగా హమీద్ మాట్లాడుతూ ఇండ్లు కూలిపోయిన నిరుపేదల పరిస్థితులు చూసి నిన్న జిల్లా పాలనాధికారి సందీప్ కుమార్ ఝ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. తక్షణం స్పందించిన కలెక్టర్ కూలిన ఇండ్లను పరిశీలించవలసిందిగా స్థానిక తహసీల్దార్ ను ఆదేశించడంతో వారితో కలిసి కూలిన ఇండ్లను పరిశీలించారు. నష్టపోయిన కుటుంబానికి రూ. 4 వేలు తక్షణ ఆర్థిక సహాయం కింద వారికి అందించారు. దాదాపు పదిహేను ఇండ్లు



కూలినట్లు గుర్తించి వారికి డబ్బులు అందజేశారు. ఇల్లు కూలిపోయిన వారికి వారం రోజుల్లోగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసేందుకు కృషి చేయనున్నట్లు తెలిపారు. వారి వెంట ఆర్ ఐ ప్రశాంత్, పట్టణ అధ్యక్షులు పాపగారి రాజు గౌడ్, ఎయంసి డైరెక్టర్ ఏడబొయిన ప్రభాకర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు లక్కం నాంపల్లి, పార్టీ సోషల్ మీడియా శనిగరపు శంకర్, నాయకులు దేశెట్టి రాజశేఖర్, లక్కం బాబు, యుండి యదుల్, రాజ్ కుమార్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## ఎగువ మానేరు నీటిమట్టాన్ని పరిశీలించిన తహసిల్దార్

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం మూలంగా కురుస్తున్న భారీ వర్షాలకు గంభీరావుపేట మండలం నర్మా ల ఎగువ మానేరు ప్రాజెక్టుకు వస్తున్న వరద నీటిని తహసిల్దార్ మారుతి రెడ్డి ఆదివారం పరిశీలించారు. ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు పల్వంచ, కూడెల్లి వాగులు ప్రవహించి మానేరులోకి వరద నీరు వచ్చి చేరుతుండడంతో నీటి ప్రవాహాన్ని పరిశీలించారు. అదేవిధంగా మండలంలోని పలు చెరువులు కుంటలు పరిశీలించి ప్రాంత ప్రజలకు తగు సూచనలు అందించారు. కురుస్తున్న భారీ వర్షాల మూలంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. పాత ఇండ్లలో నివాసం ఉండరాదని సూచించారు. పొలం పనులకు వెళ్లే రైతులు, గొర్ల కాపర్లు అప్రమత్తంగా ఉండి ముందస్తుగా ఇంటికి చేరుకోవాలన్నారు. ఇండ్లు



కూలిన లేదా ఎలాంటి సంఘటనలు జరిగిన స్థానిక రెవెన్యూ సిబ్బందికి సమాచారం అందించాలని కోరారు. ఆయన వెంట ఆర్ఐ ప్రశాంత్, మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హమీద్, పాప గారి రాజు గౌడ్ లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## మూగ జీవాలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేయాలి

*.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..తంగళ్ళపల్లి*

మండలం లో ఉన్న అన్ని గ్రామాలలో గొర్రెలు,మేకలకు నట్టల నివారణ మందులు వెంటనే పంపిణీ చేయాలని మండల యాదవ సంఘం అధ్యక్షులు బండి దేవేందర్ యాదవ్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ గొర్రెలకు,మేకలకు ఏడాదికి నాలుగు సార్లు నట్టల నివారణ మందులు వేయాల్సి ఉంటుందని,ప్రభుత్వం నుండి ఏడాదికి రెండుసార్లు పంపిణీ చేసేదని రెండేళ్లుగా ప్రభుత్వం పంపిణీ చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.దీంతో గొర్రెలు,మేకల పెంపకం దారులపై తీవ్ర భారం పడుతుందని మండిపడ్డారు.ప్రభుత్వం మందులు సరఫరా చేయకపోవడంతో ప్రైవేటు దుకాణాలను యాదవులు ఆశ్రయించడంతో ఆర్థికంగా నష్టపోతున్నారని ఆరోపించారు.ప్రస్తుతం వర్షాకాలం కావడంతో నట్టల నివారణ మందులు జీవాలకు తాగిపిస్తే ఆరోగ్యవంతంగా ఉంటాయని బరువు పెరిగి లాభదాయకంగా ఉంటాయని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని నట్టల నివారణ మందులు పంపిణీ చేయాలని బండి దేవేందర్ యాదవ్ ప్రభుత్వాన్ని కోరారు..

## వల్లంపట్లలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

*ఇల్లంతకుంట,ప్రభాతవార్త*



మండలములోని వల్లంపట్ల గ్రామ జిల్లా పరిషత్ పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.19992000 సంవత్సరానికి చెందిన పూర్వ పదవితరగతి విద్యార్థులు 42 మంది ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు.గతములో పని చేసి పదవి విరమణ పొందిన ఉపాధ్యాయులను విద్యార్థులు పూల మాలతో సన్మానించారు.విద్యార్థులు తమ గత అనుభవాలు ఒకరినొకరు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వప్రధానోపాధ్యాయులు నక్క కనకయ్య,ఉపాధ్యాయులు వెంకన్న, కళాదర్ రెడ్డి, ప్రభాకర్, శ్రీనివాసరెడ్డి, రమణారా వు,సత్యం ,ధర్మయ్య,దేవేందర్,నాగేశ్వర్ రావు,భూమయ్య, విఠల్,హన్మాం డ్లు,షర్ఫొద్దీన్,పూర్వ విద్యార్థులు శ్రీనివాస్ గౌడ్, పర్శరామ్,రూత, సత్యం,రాధిక,కిషన్,కరుణ,శోభ తదితరులు ఉన్నారు.

## వారసంతలో మంచినీటి పైప్ లికేజ్‌లికేజి పైప్ ను సరిచేయకుండ నిర్లక్ష్యం

*వీర్నపల్లి ప్రభాత వార్త:*



మండల కేంద్రంలో అమరవీరుల స్తూపం వద్ద ప్రతి వారం నిత్యావసరల కూరగాయల అంగడి జరిగే చోట సుమారు 6 నెలలుగా ఇండ్లలోకి వెళ్లే మంచినీటి పైప్ లీక్ ఐన గ్రామ పంచాయతీ కార్యదర్శి సంబంధిత సిబ్బంది చూసి కూడా నిరక్ష్యం వహించడంతో పైప్ లైన్ లో నీరు వెళ్లినంత సమయం నీళ్లు పైకి వచ్చి తర్వాత నీటి సరఫరా ఆగిపోగానే మురికి నీరు మొత్తం మంచినీటి పైప్ లైన్ లోకి వెళుతోంది తద్వారా ప్రజలు కలుసిత మంచి నీటిని త్రాగి రోగాలబారిన పడుతున్నారని స్థానిక ప్రజలు అంటున్నారు అలాగే ప్రతి వారం తైబజార్ డబ్బులు వాసులు చేస్తున్న గ్రామ పంచాయతీ సిబ్బంది వారసంతకు వచ్చే దుకానుదారులకు సరైన స్థలం కేటాయించలేక పోవడంతో దుకాణలు నిర్వహించే వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు ఇప్పటికైనా రోడ్డు పై ఉన్న పైప్ లికేజి పనులు సరిచేయాలని పంచాయతీ కార్యదర్శి, ఎంపిడిఓ లను వారసంతకు వచ్చే ప్రజలు మండల ప్రజలు కోరుతున్నారు

## వన నిర్మాణ కార్మికుల సభను విజయవంతం చేయాలి

### భవన నిర్మాణ కార్మికుల సభను విజయవంతం చేయాలి

*ఇల్లంతకుంట,ప్రభాతవార్త*

నేడు సిద్దిపేటలో జరిగే భవన నిర్మాణ కార్మికుల మహాసభ ను విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షుడు శంకర్ పిలుపునిచ్చారు.ఆదివారం ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ రంగాల కార్మికులందరూ రేపు జరగబోయే సిద్ధిపేటలో మహాసభకు భారీ ఎత్తున తరలి రావాలని కోరారు.కార్మికుల హక్కుల కోసం మహా సభ అని సూచించారు.

## బీడీ పరిశ్రమపై కేంద్ర ప్రభుత్వం ఆంక్షలు ఎత్తివేయాలి

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త*




బీడీ పరిశ్రమపై కేంద్ర ప్రభుత్వం ఆంక్షలు ఎత్తివేయాలని తెలంగాణ బీడీ , సిగార్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమ డిమాండ్ చేశారు.తెలంగాణ బీడీ ,సిగార్ వర్కర్స్ యూనియన్ సిఐటియు రాజన్న సిరిసిల్ల జిల్లా 3 వ మహాసభలు ఆదివారం చేనేత వస్త్ర వ్యాపార సంఘ భవనంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎగమంటి ఎల్లారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. మహాసభలకు ముఖ్య అతిథిగా తెలంగాణ బీడీ , సిగార్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమ ,యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గోపాల స్వామి హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సుమారు 7 లక్షల మంది కార్మికులు బీడీ పరిశ్రమపై ఆధారపడి పనిచేస్తున్నారని కేంద్రం బిజెపి ప్రభుత్వం బీడీ పరిశ్రమపై అనేక రకాల ఆంక్షలు విధిస్తూ కార్మికులకు ఉపాధి లేకుండా చేస్తుందని మండిపడ్డారు.బీడీ కార్మికులకు గతంలో కొనసాగిన గృహ నిర్మాణ , పెన్షన్ ఇతర సంక్షేమ పథకాలను ఎత్తివేయడం జరిగిందని వాటిని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రం ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా బీడీ కార్మికులందరికీ ఎలాంటి ఆంక్షలు లేకుండా 4000 రూపాయల పెన్షన్ అమలు చేస్తానని హామీ ఇచ్చి ఇప్పటివరకు అమలు చేయడం లేదని ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే 4000 రూపాయల పెన్షన్ అమలు చేయాలని అన్నారు. యాజమాన్యాలు అనేక రకాల దోపిడీలకు గురి చేస్తున్నారని కనీస వేతనంలో కోతలు విధిస్తూ నాణ్యమైన ఆకు , తంబాకు వేయకుండా కార్మికులకు కష్టానికి తగిన ప్రతిఫలం రాకుండా శ్రమదోపిడికి గురి చేస్తున్నారని అన్నారు . జిల్లాలోని బీడీ కార్మికులందరూ ఐక్యంగా సమస్యలపై పోరాటానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు .ఈ మహాసభలలో సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ , ఉపాధ్యక్షులు మూషం రమేష్ , సహాయ కార్యదర్శులు సూరం పద్మ , గురజాల శ్రీధర్ డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు అరుణ్ కుమార్ ఐద్వా జిల్లా కార్యదర్శి జవ్వాజి విమల సిఐటియు జిల్లా నాయకులు శ్రీరాముల రమేష్ చంద్ర , నక్క దేవదాస్ , జిందం కమలాకర్ , దాసరి రూప , బెజుగం సురేష్ , బోనాల లక్ష్మి , లింగంపల్లి జ్యోతి , గురజాల మమత పెద్ద ఎత్తున బీడీ కార్మికులు పాల్గొన్నారు.

## కేంద్ర హోం శాఖ సాయ మంత్రి ఆధ్వర్యంలో బిజెపిలో చేరిక

*ఇల్లంతకుంట,ప్రభాతవార్త*

మండలంలోని వంతడుపుల గ్రామానికి చెందిన ఆయా పార్టీల పలువురు నాయకులు ఆదివారం బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి , కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో పార్టీ వేసుకున్నారు.జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమములో సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి,మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్, మండల్ ఇన్చార్జ్ అడిచెర్ల రాజు,సామ బాలురెడ్డీ ,చిమ్మనగొట్టు శ్రీనివాస్,మిట్టపల్లి మధు, బత్తిని స్వామి,చింతలపల్లి రాజిరెడ్డి, తిప్పారం శ్రావణ్,బొల్లారం ప్రసన్న ,గుంటి మహేష్, పండుగ నరేశ్, శక్తి కేంద్రం ఇన్చార్జి కాటపల్లి రవీందర్ రెడ్డి,సామ సంతోష్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.



# రహదారి త్రవ్వడంతో రాకపోకలకు ఇబ్బందులు

**-ప్రత్యామ్నాయ రహదారి ఏర్పాట్లు లేకుండా డ్రైనేజీ నిర్మాణ పనులు**

**-అంబులెన్స్ రాక కోసం క్షతగాత్రుల ఎదురుచూపు..!**

**మెట్ పల్లి,ప్రభాతవార్త:** రహదారి మధ్య నుండి డ్రైనేజి నిర్మాణం కోసం పనులు ప్రారంభిం



చారు కానీ..రహదారిపై వెళ్లే ఇతర గ్రామాల ప్రజలకు ప్రత్యామ్నాయ రహదారి ఏర్పాటు లేకుండా పనులు నిర్వహించడం..రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ ముగ్గురు క్షతగాత్రులు అంబులెన్స్ రాకకోసం ఎదురు చూడడం..ఇదంతా అధికారుల అలసత్వానికి నిదర్శనం అని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు.వివరాల్లోకి వెళితే.. మండలం లోని జగ్గసాగర్ గ్రామంలో ఆత్మకూర్ వైపు వెళ్లే ప్రధాన రహదారి మధ్య గతంలో మిషన్ భగీరథ పైపులు వేసి డ్రైనేజి నిర్మాణం చేశారు.ఇటీవల మేఘా కంపెనీకి చెందిన పైపులు చోరీకి గురయ్యాయని పోలీసుల సహాయంతో ఎక్కడ ఉన్నా తీసుకెళ్లారు.ఇందులో భాగంగా గత పది రోజుల క్రితం జగ్గసాగర్ గ్రామ బిటి రహదారి మధ్యలో వేసిన పైపులు సైతం రోడ్డును త్రవ్వి తీసుకెళ్లారు.దీంతో పాటిమీదితండా,ఆత్మకూర్,ఆత్మనగర్,రామలచ్చక్కపేట గ్రామా లకు ఆర్టీసీ బస్ సౌకర్యం నిలిపివేశారు.దీంతో పాఠశాల, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు,ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు.

**అంబులెన్స్ రాక కోసం..**

మండలంలోని ఆత్మకూర్ గ్రామ శివారులో ఆదివారం రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ఘటనలో ముగ్గురు వ్యక్తులు గాయాల పాలయ్యారు.ఇందులో పుర్రె మొకద్దం అనే వ్యక్తికి తలకు గాయమై చెవిలోంచి రక్తం కారడంతో పాటు,బీమారపు నర్సయ్య అనే వ్యక్తికి మొఖానికి గాయమవడంతో పళ్ళు వూడిపోయాయి.వీరికి సంఘటన స్థలంలో ప్రాథ మిక చికిత్స అందించి, మెటుపల్లి ఆసుపత్రికి తరలిం చడానికి అంబులెన్స్ కోసం సుమారు 40 నిమిషాలు వేచి చూడల్సి వచ్చింది. ఇదే జగ్గ సాగర్ గ్రామంలో ఇరుకు వీధిలలో నుండి రావ డానికి అంబులెన్స్ వారు ఇబ్బందులకు గుర య్యారు.డ్రైనేజి నిర్మాణ పనులు పూర్తి కావాలంటే సుమారు ఇంకా ఇరవై రోజుల సమయం పట్టే అవకాశం ఉంది కావున, అధికారులు ఇకనైనా ప్రత్యామ్నాయ రహదారి ఏర్పాటు చేసి,ఆయా గ్రామాల ప్రజల ఇబ్బందులు తీర్చాలని వేడుకుంటున్నారు.



## జీ.పీ.ఓ, లైసెన్స్ సర్వేయర్ పరీక్షా

# కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



గ్రామ పాలన అధికారులు (జీపీఓ), లైసెన్స్డ్ సర్వేయర్ల నియామకం కోసం సిరిసిల్ల పట్టణం లోని గీతానగర్ జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆదివారం నిర్వహించిన పరీక్షా కేంద్రాలను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరీక్షల నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించారు. అభ్యర్థుల హాజరు గురించి ఆరా తీశారు. నిబంధనలకు అనుగుణంగా, పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 గంట వరకు కొనసాగిన గ్రామ పాలన అధికారి పరీక్షకు 39 మంది అభ్యర్థులకు గాను 35 మంది హాజరయ్యారని, నలుగురు గైర్హాజరు అయినట్లు కలెక్టర్ తెలిపారు. లైసెన్స్డ్ సర్వేయర్ల పరీక్షకు సంబంధించి ఉదయం సెషన్ లో 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 గంట వరకు జరిగిన థియరీ పరీక్షకు 156 మంది అభ్యర్థులకు గాను 141 మంది హాజరయ్యారని 15 మంది గైర్హాజరు అయినట్లు వివరించారు. కాగా, లైసెన్స్డ్ సర్వేయర్ అభ్యర్థులకు మధ్యాహ్నం 2.00 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు సెకండ్ సెషన్ లో జరిగే ప్లాటింగ్ పరీక్షకు 156 మంది అభ్యర్థులకు గాను 139 మంది హాజరయ్యారని 17 మంది గైర్హాజరు అయినట్లు వివరించారు. కలెక్టర్ వెంట సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, కలెక్టరేట్ ఏఓ రాంరెడ్డి, సీపీఓ శ్రీనివాసాచారి, సిరిసిల్ల తహసిల్దార్ మహేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

**1.71 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు**

**-అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు**

**-ఎమ్మెల్యే విజయ రమణారావు**

**ఓదెల-(ప్రభాతవార్త):** ఓదెల మండలం గుంపుల, గూడెం అలాగే ఇందుర్తి గ్రామాల్లో 1.71 కోట్ల రూపాయల నిధులతో ఆదివారం వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంఖుస్థాపనలు అలాగే ప్రారంభోత్స వాలు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పట్టాలను అందజేసి ఇండ్లకు ముగ్గు పోసి ఇంటి నిర్మాణాల పనులను ప్రారంభించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ పార్టీలు అలాగే రాజకీయాలకతీతంగా పేద!!ల సంక్షేమం కోసం కృషి చేస్తానని ఎమ్మెల్యే అన్నారు బీఆర్ఎస్ హయాంలో ప్రజలను నమ్మించి మోసం చేశారని ఆరోపించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా 22 వేల 500 కోట్లతో మొదటి విడతలో 4 లక్షల 50 వేల ఇండ్లు మంజూరు చేసిందని, రాబోయే 3 సంవత్సరాలలో మొత్తం 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలనేది ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. నిరుపేదలకు పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేశామని, రాబోయే 3 సంవత్సరాలలో మరో మూడు విడతలుగా ఇండ్లు ఇస్తామని అన్నారు కక్ష సాధింపు చర్యలకు తమ ప్రభుత్వం దూరంగా ఉంటుందని అన్నారు. రైతన్నలకు 21 వేలకోట్ల రుణమాఫీ, పేదలకు రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని, సన్న వడ్లకు ప్రభుత్వం రూ. 500 బోనస్ అందిస్తుందని, గతం కంటే ఎక్కువగా పెట్టుబడి సహాయం రైతు భరోసా క్రింద రూ. 12000 ఎకరానికి అందిస్తున్నామని తెలిపారు. మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం, ఆరోగ్యశ్రీ పరిధి రూ.10 లక్షలకు పెంపు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 500 లకు గ్యాస్ సిలిండర్, సన్న రకం బియ్యం సరఫరా వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు పెద్దపల్లి జిల్లాకు రూ. 38 కోట్లు సన్న వడ్లకు బోనస్ ఇస్తే, కేవలం పెద్దపల్లి నియోజకవర్గ రైతులకు రూ. 31 కోట్లు బోనస్ చెల్లించామని పేర్కొన్నారు. సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేస్తూ ఇచ్చిన హామీలను దశల వారీగా నెరవేరుస్తున్నామని అన్నారు. గ్రామాల్లో మౌళిక సదుపాయాల కల్పనకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నామని అన్నారు గ్రామాలకు వచ్చిన ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించినారుఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మూల ప్రేంసాగర్ రెడ్డి, ఏఎంసి చైర్మన్ ఈర్ల స్వరూప సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చీకట్ల మొండయ్య మాజీ సర్పంచులు ఆకుల మహేందర్ పడాల రాజు మాజీ సింగిల్ విండో చైర్మన్ గోపు నారాయణరెడ్డి మాజీ వైస్ ఎంపీపీ అంబాల కొమురయ్య ఏఎంసి మంచి చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ పచ్చిమట్ల శ్రీనివాస్ గౌడ్ చొప్పరి రాజయ్య మాజీ సర్పంచులు ఎంపీటీసీలు కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# లక్ష్యంతో చదివితే విజయం వరిస్తుంది

**-పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు**

పెద్దపల్లి, ప్రభాతవార్త



లక్ష్యంతో చదివితే విజయం వరిస్తుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అన్నారు. పెద్దపల్లిలోని అమర్ చంద్ కళ్యాణ మండపంలో జిల్లా పద్మశాలి సేవా సంఘం అడ్హాక్ కమిటీ ఆధ్వర్యంలో పద్మశాలి పదవ తరగతి విద్యార్థినీ, విద్యార్థులకు పురస్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా పెద్దపల్లి ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా 550 మార్కులు పొందిన 35 మంది విద్యార్థులను కమిటీ సభ్యులతో కలిసి సత్కారించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న పద్మశాలీలు ఐక్యంగా ఉండి తమ కుల బాంధవుల విద్యార్థులను ప్రోత్సహించాలని, లక్ష్యంలో అండగా నిలిచి వారిని ఘనంగా సన్మానిస్తూ నగదు పురస్కారం అందించడం అభినందనీయమన్నారు. జిల్లాలో ఉన్న పద్మశాలీయులందరూ ఐక్యంగా ఉండేవిధంగా తోడ్పడుతానని, రానున్న రోజుల్లో రెండు సంఘాలను ఏకం చేసి ఏకతాటిపైకి తీసుకువచ్చేలా కృషి చేస్తానన్నారు. పద్మశాలీలు రాజకీయంగా ఎదిగేలా సహకరించాలని జిల్లా కమిటీ కోరగా కుల బలంతో పాటు ప్రజాసేవ చేసే తత్వం ఉండాలని, ఇతర కులాలను కలుపుకు పోతూ ఐక్యంగా ఉంటే విజయం తథ్యమవుతుందని, ప్రతి ఒక్క వ్యక్తి సేవ చేసేందుకు ముందుకు రావాలని సూచించారు. అనంతరం జిల్లా పద్మశాలి సంఘానికి స్థలం కేటాయించాలని కమిటీ సభ్యులు కోరగా త్వరలో జిల్లా సంఘంకు స్థలం కేటాయించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఆర్డీఓ బొద్దుల గంగయ్య, కమిటీ కన్వీనర్ వలస నీలయ్య, తెలంగాణ ప్రాంత పద్మశాలి రాజకీయ విభాగం రాష్ట్ర అధ్యక్షులు వాసాల రమేష్, తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు ఆడెపు సుధాకర్, గుండేటి రాజేష్, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం కార్యదర్శి బూర్ల లక్ష్మీనారాయణ, తెలంగాణ రాష్ట్ర చేనేత ఐక్యవేదిక ఉపాధ్యక్షులు కోమటిపల్లి సదానందం, పద్మశాలి సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి పెగడ చందు, పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు బత్తుల రమేష్, మండల అధ్యక్షులు, సబ్బని రాయమల్లు తదితరులున్నారు.

## భూ భారతి దరఖాస్తుల సత్వర పరిష్కారానికి చర్యలు

**- జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి**

**కమలాపూర్, ప్రభాత వార్త:** హన్మకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి కమలాపూర్ తహశీల్దార్ కార్యాలయాన్ని ఆదివారం సందర్శించి భూ భారతి దరఖాస్తుల స్వీకరణ, ఆన్లైన్ లో నమోదు చేసిన దరఖాస్తుల పరిష్కార ప్రక్రియను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులకు కొన్ని మార్గదర్శకాలను జారీ చేస్తూ భూ భారతి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ఆయన సమీక్షలో భూ భారతి దరఖాస్తుల నమోదు, ఆన్లైన్ లో నమోదు చేసిన దరఖాస్తుల పరిష్కార ప్రక్రియ, అందులో ఉన్న సమస్యలు, వాటి పరిష్కార మార్గాలను చర్చించారు. అదనపు కలెక్టర్ అధికారులకు స్పష్టమైన సూచనలు చేస్తూ దరఖాస్తుదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.

# వైద్య,విద్యా రంగాలకు కేంద్రం అత్యధిక ప్రాధాన్యతనిస్తోంది

## - కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:







కరీంనగర్ జిల్లా కేంద్రంలోనీ జనరల్ ఆసుపత్రిలో కేంద్ర నిధులతో నిర్మించిన 'క్రిటికల్ కేర్ బ్లాక్' భవనాన్ని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, మానకొండూరు శాసనసభ్యుడు కవ్వంపల్లి సత్యనారాయణతో కలిసి ఆదివారం ప్రారంభించారు. ఆ భవనమంతా కలియ తిరిగి ఏర్పాట్లు పరిశీలించారు. అధికారులతో సమావేశమై మౌలిక సదుపాయల కల్పన, సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ విద్య, వైద్యా రంగాలకు అత్యంత ప్రాముఖ్యత ఇస్తున్నారని తెలిపారు. అందులో భాగంగానే కరీంనగర్ జిల్లా ప్రధాన ఆసుపత్రిలో ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ మిషన్ కింద రూ.23 కోట్ల 75 లక్షల కేంద్ర నిధులతో 'క్రిటికల్ కేర్ బ్లాక్' నూతన భవనాన్ని నిర్మించామని, మౌలిక సదుపాయాలు కల్పించామని తెలిపారు. ఆసుపత్రిలో డాక్టర్లు, సిబ్బంది నియామకం, మెయింటెన్స్ అంతా రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ఉంటుందన్నారు. వాటిని వెంటనే సమకూర్చి క్రిటికల్ కేర్ బ్లాక్ సేవలను అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఆసుపత్రులకు సకాలంలో నిధులు విడుదల చేసి సేవలకు అంతరాయం లేకుండా చూడాలన్నారు.దేశం అభివృద్ధికి విద్య, వైద్యం చాలా ముఖ్యమని, అందుకే మోదీ ప్రభుత్వం ఈ రంగాలకు అత్యంత ప్రాముఖ్యనిస్తోందని అన్నారు. యూపీఏ హయాంలో (2014 15 బడ్జెట్‌లో) విద్యా రంగానికి కేంద్రం 68 వేల 728!!కోట్లు కేటాయిస్తే... ఈ ఒక్క ఏడాదే(2025 26) మోదీ సర్కార్ 1 లక్షా 28 వేల 650!!కోట్ల రూపాయలు కేటాయించిందన్నారు.అంటే దాదాపు విద్యా బడ్జెట్ ను డబుల్ చేశారని అన్నారు. వైద్య రంగానికి యుపిఏ యుగంలో 201314లో కేంద్ర ఆరోగ్య బడ్జెట్ 37 వేల కోట్ల రూపాయలు మాత్రమేనని, కానీ మోదీ ప్రభుత్వం ఈ బడ్జెట్ లో (2025 26) వైద్య రంగానికి కేటాయించిన బడ్జెట్ 1 లక్షా 35 వేల కోట్ల రూపాయలని అన్నారు. మోదీ ప్రభుత్వానికి పేదలపట్ల, వారి ఆరోగ్యంపట్ల ఉన్న శ్రద్ధకు నిదర్శనమే ఈ బడ్జెట్ కేటాయింపు అని తెలిపారు. కేంద్రం ఆయుష్మాన్ భారత్ వంటి విప్లవాత్మకమైన పథకాలు తీసుకొచ్చాక ప్రజలపై భారం చాలా తగ్గిందని,నూటికి 39 రూపాయల 40 పైసలు మాత్రమే భారం పడుతోందన్నారు. ఆయుష్మాన్ భారత్ కార్డులున్న వారికైతే 5 లక్షల వరకు ఉచితంగా వైద్యం అందుతోందని తెలిపారు.వైద్య రంగంలో తీసుకువచ్చిన అభివృద్ధి, విప్లవాత్మక మార్పులు కూడా చాలా ఉన్నాయని, గత 11 ఏళ్లలో ఆలిండియా ఇన్స్టిట్యూట్స్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ సంఖ్య 30కి పెరిగాయని అన్నారు. గత ప్రభుత్వాల పాలన నాటికి దేశవ్యాప్తంగా 7 మాత్రమే ఉండేవని, మోదీ పాలనలో 30కి పెరిగాయని అన్నారు. 2014 లో 387 ప్రభుత్వ మెడికల్ కాలేజ్‌లు మాత్రమే ఉంటే...నేడు వాటిని రెట్టింపు (780) చేశారని, ఎంబీబీఎస్ సీట్లు గతంలో 51 వేలు మాత్రమే ఉండేవని, మోదీ వచ్చాక మెడికల్ సీట్ల సంఖ్యను 1 లక్షా 18 వేలకు పెంచారని అన్నారు.గతంలో 31 వేల పీజీ సీట్లు మాత్రమే ఉంటే నేడు 74 వేలకుపైగా సీట్లు అందుబాటులోకి తీసుకొచ్చారని వివరించారు.ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డీవో మహేశ్వర్, జిజిహెచ్ సూపరింటెండెంట్ వీరారెడ్డి,డిఎంహెచ్ఓ వెంకటరమణ లు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ లో ఘనంగా పేరెంట్స్ డే

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:



తల్లిదండ్రులు జీవితానికి మార్గదర్శకులని, అద్భుతమైనటువంటి జీవితాన్ని తీర్చిదిద్దేది వారేనని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి సతీమణి డాక్టర్ వనజా అన్నారు. ఆదివారం కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇటెక్నో పాఠశాలలో వేడుకగా నిర్వహించినటువంటి "పేరెంట్స్ డే ఉత్సవ్" కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆమె హాజరై మాట్లాడారు.తల్లిదండ్రుల మాటలను అనుసరించి,అమలు చేసిన వారికి విజయం తప్పనిసరిగా చేకూరుతుందని అన్నారు. జీవితంలో అత్యుత్తమ స్థానంలో స్థిరపడతారు అని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని తెలిపారు. తల్లిదండ్రుల మాటలను క్రమం తప్పకుండా ప్రతి ఒక్కరు పాటించాలని,వారిని పరిరక్షి ంచవలసిన బాధ్యత కుటుంబానిదేనని గుర్తు చేశారు. నేటి పోటీ ప్రపంచంలో సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి వలన తల్లిదండ్రులతో సమయం గడపకపోవడం చాలా విచారకరమని తెలుపుతూ ప్రతి ఒక్కరూ ప్రాథమిక విధిగా విదేశాల్లో ఉన్నప్పటికీ వారితో కనీస సమయం కేటాయించి వారి యోగక్షేమాలతో పాటు బాగోగులను తెలుసుకొని ఆదర్శంగా నిలవాలన్నారు. జీవితంలో తల్లిదండ్రుల పాత్ర వెలకట్టలేనిదని, చాలా పవిత్రమైనది అని పలు పురాణాల ద్వారా తెలుస్తుందన్నారు.అంతటి విశిష్టత కలిగిన తల్లిదండ్రులను అన్ని రంగాల్లో అన్ని వేళల్లో వారిని మంచిగా చూసుకోవాలని సూచిస్తూ వారి ఆశలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు కృషి చేసి అత్యుత్తమ జీవితాన్ని అనుభవించాలని సూచించారు.కార్యక్రమంలో భాగంగా తల్లిదండ్రులు ప్రదర్శించినటువంటి పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరింప చేశాయి. ముఖ్యంగా తల్లిదండ్రులకు నిర్వహించి నటువంటి పలు క్రీడలు ఆలోచింపచేసాయి. తల్లిదండ్రులకు ప్రోత్సాహకంగా అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన వారికి బహుమతులు ప్రధానం చేసి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై కేసు నమోదు

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

సిఎం రేవంత్ రెడ్డి పై ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో కాంగ్రెస్ నాయకుల ఫిర్యాదు మేరకు హుజురాబాద్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు అయింది. కాగా ఆయనపై 352, 353(1)(బి), 353(2) 222 సెక్షన్ల కింద హుజురాబాద్ పోలీసులు కేసు నమోదు చేశారు.

## కరీంనగర్ వార్త

### ఎరువుల విక్రయలు
# పకడ్బందీగా నిర్వహించాలి

-ఎరువుల క్రయ విక్రయాలను ఆధార్ కార్డుతో ఎంట్రీ చేయాలి

- రైతులకు అవసరమైన ఎరువులు అందుబాటులో ఉన్నాయి

-జగిత్యాల జిల్లా వ్యవసాయ సహకార సంఘంను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త :





ఎరువుల విక్రాయలు పకడ్బందీగా నిర్వహించాలని,ఎరువుల క్రయ విక్రయాలకు సంబంధించిన రికార్డులను తప్పనిసరిగా ఆధార్ కార్డుతో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తెలిపారు. ఆదివారం రోజు జగిత్యాల జిల్లా కేంద్రంలోని ప్యాక్స్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ యూరియా, ఇతర ఎరువుల స్టాక్ వివరాలను, ఎరువుల సరఫరా పై యూరియా ప్రతీ రైతుకి ఎన్ని బస్తాలు సరఫరా చేస్తున్నారో పరిశీలించి వారి యొక్క భూమి వివరాలను డాటా ఎంట్రీలో తనిఖీ చేశారు. ప్రస్తుతం రైతులు వేసిన పంటకు అవసరమైన ఎరువులు మాత్రమే సరఫరా చేయాలని అధికారులకు సూచించారు. రికార్డులు పరిశీలించి స్టాక్ ఎంత వచ్చింది ఎంత సరఫరా చేసాం అన్నది తప్పనిసరి రికార్డ్ చేసుకోగలరని అధికారులకు ఆదేశించిన జిల్లా కలెక్టర్ రైతులకుఎవరికైనా ఎక్కువ మొత్తంలో ఎరువులు 28 కోరమండల్, డిఏపి, యూరియా, బస్తాలు ఎక్కువ పంపిణి చేసినట్లయితే అట్టి సొసైటీ సిబ్బంది పై మరియు వ్యవసాయ శాఖ సిబ్బందిపై కఠిన చర్యలు తప్పని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట జగిత్యాల జిల్లా మున్సిపల్ అధికారి స్పందన మండల అగ్రికల్చర్ ఆఫీసర్ వినీల సహకార పాక్స్ కార్యదర్శి.లు తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ

వేములవాడ, ప్రభాతవార్త.

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం భక్తుల రద్దీ నెలకొంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ పరిసరాలు కిక్కిరిసిపోయాయి. భక్తులు పవిత్ర ధర్మగుండంలో పుణ్య స్నానాలు ఆచరించి మొక్కులు చెల్లించుకొని క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.



# ఆవునూరి.. అడుగుజాడల్లో.. జ్ఞాపకాల ఊరేగింపు..

**- మానవ సంబంధాల మరుపురాని**
**కలయికలు.. ఈ జ్ఞాపకాలు..**
**-సామాజిక సాహితీ వేత్త.. వేణుగోపాల్**

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:






నేటి ఆధునిక సమాజంలో మానవ సంబంధాలు మరుగున పడిపోతున్న ఈ తరుణంలో 60వసంతాలలో మనిషి మనిషికి మధ్యన ఉన్న మానవ సంబందాలను ఒక్క గొడుగు కిందికి తెచ్చి.. ఉత్తర తెలంగాణలోని హుజురాబాద్ ఉద్యమాల గడ్డమీద పురుడుపోసుకున్న వీరులు, శూరులు, కవులు, సాహితివేత్తలు సాటి మనిషికి తనవంతుగా చేయుతనిచ్చే మానవతవాదుల మరుపరాని, మరవలేని మానవాళి మనుగడకు దర్పణంగా నిలిచే ఆవునూరి సమ్మయ్య.. అడుగుజాడల్లో జ్ఞాపకాల ఊరేగింపు పుస్తకం అతిరథమహారథులు, సామాజిక వేత్త వీక్షణం సంపాదకులు ఎన్ గోపాల్, రాష్ట్ర మానవహక్కుల వేదిక ప్రధానకార్యదర్శి డాక్టర్ ఎస్ తిరుపతయ్య నవతరం సాహిత్యానికి నాంది పలుకుతూ, యువతరానికి ప్రాతినిధ్యం వహిస్తున్న విమర్శకులు పుప్పాల శ్రీరాం, ప్రముఖ కవి విప్లవ్‌దత్ శుక్ల, హుస్సేన్, కందుకూరి ఐలయ్య, డాక్టర్ హేమలతల చేతుల మీదుగా ఆదివారం హుజురాబాద్ గడ్డపై పుస్తకావిష్కరణ కన్నుల పండుగగా జరిగింది. రాష్ట్ర నలుమూలాల నుండి సామాజిక ఉద్యమకారులు, కవులు, రచయితలు, సంపాదకులు ఎందరో .ఉద్యమకారులు ఈ కార్యక్రమానికి హజరైయ్యారు. ఈ సందర్భంగా వీక్షణం సంపాదకులు ఎన్ వేణుగోపాల్ మాట్లాడుతూ రచయిత, ఫ్రీలాండ్ జర్నలిస్టు ఆవునూరి సమ్మయ్య 60వసంతాల సబ్బండ వర్గాల మంచి చెడులలోని మానవీయ సంబంధాలను పునికి పుచ్చుకుని, 256పేజీల వందలాది వ్యాసాలను 75సంవత్సరాల వయస్సులో అందరికి చదవడానికి అక్షర పరిజ్ఞానంలో సులభమైన పదజాలంతో ఆయన చేసిన వ్యాస సంపుటి రానున్న తరాలకు ఆదర్శమని వేణుగోపాల్ కొనియాడారు. మనిషి సమాజంలో తాను సామాజిక కట్టుబడులకు నిబద్ధతతగా నిలిచి, తాను జీవించినంత కాలం ఆయన పొందిన క్రమశిక్షణ జీవన మనుగడ ఈ సమాజం నుండి పొందినదేనని, తాను కూడా ఈ సమాజానికి చీకటిలో చిరుదివ్వలాగా చేతనైన సహాకారం మన ఎదుటి వారికి చేయుతనివ్వడమే మానవ జీవితంలో ఎన్నో జ్ఞాపకాలతో ముడిపడి ఉంటుందన్నారు. ప్రొఫెసర్ డాక్టర్ కన్నబిరామన్ అన్నట్లుగా రక్తంలో.. రక్తమై, కన్నీళ్లలో.. కన్నీళ్లు అయి, నలుగురి కోసం సాగిపోవడమే జీవితం అన్నాడు. జీవితంలో జరిగే మంచి, చెడు, కష్టం, సుఖం, జ్ఞాపకాలను మానవ సంబంధాలుగా ఏర్పరుచుకుని, జీవించడమే జీవనం అన్నాడు. ప్రతి మనిషి జీవితంలో గతం.. వర్తమానాల మధ్య నిరంతరంగా సాగే సంఘర్షణ ప్రతి మనిషి జీవితంలో జ్ఞాపకాలని సంపాదకులు వేణుగోపాల్ అన్నారు. ఒక వ్యక్తిలోని ఒడదుడుకల్లో ఒదిగిపోయి, అందరితో కలిసిపోవడమే ఊరేగింపు అని అన్నారు. హుజురాబాద్ గడ్డ గడిచిన 60ఏళ్లలో దేశ, రాష్ట్ర అన్ని రంగాలలో మహోన్నత వ్యక్తులను సమాజానికి అందించిన పురుటిగడ్డ హుజురాబాద్ అని అన్నారు. జమ్మికుంట ఆదర్శ కళాశాల ఆణిముత్యాలను అందించి, సమసమాజస్థాపన కోసం అణగారిన ప్రజలకు అండగా నిలవడానికి ఎంతో మంది ఉద్యమకారులు నల్ల ఆదిరెడ్డి, నేరేళ్ల సాహు, న్యాలకొండ పద్మక్క, ప్రసాద్, అణపూరం కొమురయ్య (ఎకె) లాంటి వారిని అందించిన పురటిగడ్డ గొప్పతనాన్ని రచయిత ఆవునూరి సమ్మయ్య జ్ఞాపకాలను తన పుస్తకంలో నెమరవేయడం రచయిత ప్రత్యేకతను కొనియాడారు.

**-1972లో జనసాహితి ఆవిర్భావం..**

సికాస ఉద్యమ నేత, రచయిత హుస్సేన్ మాట్లాడుతూ ఆనాడు 1972లో హుజురాబాద్‌లో వరవరరావు, శ్రీశ్రీలాంటి మహా కవుల చేతుల మీదుగా జనసాహితి సంస్థను ఏర్పాటు చేసి, ఆవునూరి సమ్మయ్య చేతుల మీదుగా గవాహి.. గమనం.. ఇప్పుడు జ్ఞాపకాల ఊరేగింపు వ్యాసాల రూపంలో మనముందుకు రావడం నిజమైన ఊరేగింపేనని ఆయన కొనియాడారు. తెలంగాణ గడ్డపై బలమున్నోడు.. బలహీనున్ని వశపర్చుకున్నట్లుగా అన్ని రంగాలలో నాటి నుండి నేటి వరకు బలములేనివాడు.. బలమున్న వారి చేతిలో నష్టపోతున్నాడు. రచయిత ఆవునూరి సమ్మయ్య చిన్ననాటి జ్ఞాపకాల స్మృతులను తన తల్లిదండ్రులను, విద్యనేర్పిన గురువులను, చదువుకోవడానికి చేయుతనిచ్చిన దాతలను ఆయన జ్ఞాపకాల ఊరేగింపులో నెమరువేయడం పుస్తకంలో మరుపురాని విశేషం. హుజురాబాద్ గడ్డపై నెత్తుటి జ్ఞాపకాలను మట్టితో కడిగి, నేటి సమకాలిన సమాజానికి చేయుతనిచ్చిన మహానీయుల గూర్చి ఇలాంటి పుస్తకాలు రాసి అందించే వారు పిరికడంత వారు ఉంటారన్నారు. రచయిత, కవి పుప్పాల శ్రీరాం మాట్లాడుతూ తాను తెలంగాణ గడ్డపై పుట్టి పెరగకపోయిన తెలంగాణలో హుజురాబాద్ గడ్డపై పుట్టి పెరిగిన ఎంతో మంది ఉద్యమకారులు త్యాగాలకు నెలవుగా చరిత్ర పుటల్లో మిగిలిపోయారని కవి పుప్పాల శ్రీరాం అన్నారు. ఆ ఉద్యమాల చరిత్రను నాటి నుండి నేటి వరకు 60సంవత్సరాల గత స్మృతులను అవపోతన చేసుకున్న ఆవునూరి సమ్మయ్య నిజంగానే జ్ఞాపకాల ఊరేగింపుతో హుజురాబాద్ గడ్డపై కలకలం నడియాడుతాడని ఆయన కొనియాడారు. మరో కవి కందుకూరి అంజయ్య మాట్లాడుతూ దేశంలో విప్లవ ఉద్యమాలను నడిపిన చరిత్ర హుజురాబాద్ గడ్డపై పుట్టిన బిడ్డలకు ఉందన్నారు. హుజురాబాద్ గడ్డపై మొదలుకుని, ఇంక జ్ఞాపకాల మజిలీలో ప్రతి ఒక్కరి జీవితంలో జరిగిన సంఘటనలను అక్షర రూపంలో ఎవరికి వారు నిక్షిప్తంగా చేసుకుంటే తెలంగాణ గడ్డమీద జరిగిన ఉద్యమ చరిత్రను రానున్న తరాలకు అందించగల్గిన వారమవుతామని అంజయ్య అన్నారు. చరిత్రలో ప్రజలను చైతన్యవంతులను చేసే గొప్ప గొప్ప పత్రికలు హుజురాబాద్ గడ్డ నుండి మొదలయ్యాయని, నాటి విద్యుల్‌లత, స్నేహా, జీవగడ్డ లాంటి ఎన్నో పత్రికలు ప్రజా ఉద్యమాలకు అండగా నిలిచిన చరిత్రను అంజయ్య కొనియాడారు.

కవి, రచయిత హుజురాబాద్ పట్టణానికి చెందిన విప్లవ్ దత్ శుక్ల ప్రభుత్వ అధ్యాపకునిగా, రచయితగా ఎన్నో పుస్తకాలు రచించి సమకాలిన రాజకీయాలను వైట్ కాలర్ ముసుగులో జరుగుతున్న దుశ్చర్యలను ఎప్పటికప్పుడు తన కవితల ద్వారా కొరడ ఝుళిపించే విప్లవ్ దత్ శుక్ల మాట్లాడుతూ ఆవునూరి సమ్మయ్య రచించిన జ్ఞాపకాల ఊరేగింపులో మనందరం ఊరేగడం అదృష్టం అన్నారు. ఆయన రచనలు మరిన్ని రావాలని శుక్ల ఆకాంక్షించారు. రాష్ట్ర మానవహక్కుల సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్ తిరుపతయ్య మాట్లాడుతూ ఉద్యమాల ద్వారానే ప్రజలు చైతన్యవంతులై మానవ హక్కులను.. పౌరుని విధులను తెలుసుకుంటారని ఉద్యమ చరిత్రను పుస్తకరూపంలో నిక్షిప్తం చేయడమంటే గుండెదైర్యం ఉండాలన్నారు. జ్ఞాపకాల ఊరేగింపు అంటే.. సంబరాలు కావని, జ్ఞాపకాల ఊరేగింపులో దిగువ స్థాయి నుండి, ఎగువస్థాయి వరకు ఉన్న ప్రతి వ్యక్తి తనలో ఉన్న అహాన్ని వదిలేసి అందరితో కలిసి అలై, బలై తీసుకుంటూ ఊరేగింపులో పాల్గొన్నప్పుడు అనాటి ఉత్సాహం, అనాటి జ్ఞాపకాలు చిరస్థాయిగా ప్రతి మనిషి జీవితంలో మిగిలిపోతాయని తిరుపతయ్య అన్నారు. ఆవునూరి సమ్మయ్య మరిన్ని ఉద్యమాల చరిత్రలు రానున్న తరాల కోసం రాయాలని ఆయన ఆకాంక్షించారు. రచయిత ఆవునూరి సమ్మయ్య మాట్లాడుతూ తన 11 సంవత్సరాల ప్రాయం నుండి నేటి వరకు జరిగిన తన మదిలో నిలిచిపోయిన జ్ఞాపకాల స్మృతులను తన తోటి వారికి, సమాజానికి అందరికి ఆ గుర్తులు, ఆ జ్ఞాపకాలు, ఆ అనుభూతులు, ఆ అప్యాయతలు, ఆ అనురాగాలు ఒక వ్యక్తిగా తాను పంచుకున్న స్మృతులను పుస్తక రూపంలో అందరి సహాకారంతో తీసుకువచ్చానని, జరిగిన చిన్న చిన్న తప్పిదాలను రానున్న కాలంలో సరిదిద్దుకుంటానని ఆవునూరి సమ్మయ్య అందరికి అభివాదం చేసారు. ఈ కార్యక్రమంలో కవి, రచయిత, న్యాయవాది ముక్కెర రాజు, డిటిఎఫ్ నాయకులు పల్కాల ఈశ్వర్‌రెడ్డి, రవి శంకర్ శుక్ల, రాష్ట్ర ఎస్సి కార్పోరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, కొలిపాక శ్రీనివాస్, ఇమ్మడి సంపత్‌కుమార్, పొశెట్టి వెంకటస్వామి, వేల్పుల రత్నం, వేల్పుల ప్రభాకర్, మార్త రవీందర్, రవీందర్‌రావు, ఉద్యమకారులు, కవులు, రచయితలతో పాటు సుమారు నాలుగు వందల మంది పాల్గొన్నారు.

# హుజూరాబాద్ వార్త



## ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇళ్ల కల నెరవేరుతుంది

**- పెద్ది కుమార్**

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:



రాష్ట్రంలో అసెంబ్లీ సాధారణ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నింటిని గత 20మాసాల ప్రజాపాలనలో మాట తప్పకుండా.. మడమ తిప్పకుండా ఆరు గ్యారెంటీలతో పాటు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి చేపట్టడం జరిగిందని ఆదివారం ఇల్లందకుంట మండలం మర్రివానిపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్దిదారుల ఇండ్లలో భూమిపూజ చేసి ఇంటి నిర్మాణ పనులు చేపట్టినట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్దికుమార్ తెలిపారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు పెద్ది కుమార్ మాట్లాడుతూ మండలానికి 252 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని, అర్హులైన పేదలందరికి, ఇండ్లు కట్టుకోవడానికి ఇండ్లు ఉన్నవారికి ఇండ్లు మంజూరు చేయడం సంతోషంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్ బాబు నేతృత్వంలో నియోజకవర్గంలో 3500 ఇండ్లు నిర్మాణంలో ఐదు మండలాల పరిధిలో ప్రారంభించడం జరిగిందన్నారు. గత 10 సంవత్సరాలుగా ఇండ్ల కోసం ఎదురుచూసిన పేద ప్రజల చిరకాల కోరిక నెరవేర్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్‌కు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారయణ, నియోజకవర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్ బాబులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజాప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతుందని పెద్ది కుమార్ అన్నారు. గత ప్రభుత్వం 10ఏళ్లలో చేయలేని అభివృద్ధి రాష్ట్ర ప్రభుత్వం 18నెలల్లో చేసి చూపిందని కుమార్ అన్నారు. అర్హులైన పేదలందరికి రెండో విడుతలో ఇండ్లు వస్తాయని కుమార్ భరోసా ఇచ్చారు. అనంతరం లబ్దిదారుకు ప్రొసిడింగ్ కాపీ అందజేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి గూడెపు సారంగపాణి, కలాల రాజిరెడ్డి, మర్రి వీరారెడ్డి, మర్రి రాం రెడ్డి, సంపత్, కిరణ్, తిరుపతిలతో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు లబ్దిదారులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

ఇటీవల విద్యుదాఘాతంతో నాగార్జున డైరీ లో కాంట్రాక్ట్ పద్ధతిలో ఆటో ట్రాలీ డ్రైవర్ గా పని చేస్తున్న మూల రాకేష్ కుటుంబానికి నాగార్జున డైరీ అధినేత పుల్లూరు ప్రభాకర్ రావు లక్ష రూపాయల చెక్కును డైరీ అధికారుల ద్వారా ఆదివారం అందించారు. డైరీలో పని చేస్తున్న ఉద్యోగులకు సాధారణ భీమా చేయించామని, దాని ద్వారా కూడా మరో 40 వేల రూపాయలు వస్తాయని, ఆ డబ్బులు కూడా కుటుంబానికి అందిస్తామని డైరీ సీఈవో కృష్ణ ప్రసాద్, ఏజీఎం ఆకునూరి సుధాకర్ లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరీ మేనేజర్లు శ్రీనివాస్, సంతోష్, రాహుల్, సూపర్ వైజర్లు బొడిగే నరేష్, స్వామి, మాజీ సర్పంచ్ సంపత్, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## స్నేహితుని కుటుంబానికి ఆర్థిక భరోసా

*గార్ల,జూలై27,ప్రభాతవార్త:*

మండలంలోని సీతంపేట గ్రామంలో ఆటోడ్రైవర్ తాటి వెంకటేష్ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. అతనికి గర్భవతిగా ఉన్న భార్య, 14నెలల పసిబాలుడు ఉన్నారు. అతని స్నేహితులు 2006-07పదొవ తరగతికి చెందిన స్నేహితులు, సీతంపేట గ్రామస్థులు రూ.63,500/-జమ చేసి అందులో 13,500 లను దశదిన కర్మలకు అందజేసి రూ.50వేలను ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి ఆదివారం వారి కుటుంబ సభ్యులకు సంబందిత బాండ్‌ను అందజేశారు.

# ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని క్వార్టర్లలో నివసిస్తున్న సింగరేణి కార్మిక కుటుంబాలు

## - చోద్యం చూస్తున్న సింగరేణి యాజమాన్యం
## -సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.





క్వార్టర్లలో నివసిస్తున్న సింగరేణి కార్మిక కుటుంబాలు ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని జీవించాల్సి వస్తుందని సిఐటియు అనుబంధ సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి అన్నారు. సింగరేణి ఆర్జీ 2 ఏరియాలోని యైటింక్లయిన్‌కాలనీ, పోతన కాలనీలోని సింగరేణి క్వార్టర్స్‌లో ఆదివారం బస్తీ బాట నిర్వహించారు. ఈ సందర్భంగా క్వార్టర్లను సందర్శించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాకవి పోతన కాలనీలో ఏదైనా క్వార్టర్‌లకు సంబంధించిన సమస్య మీద రిపోర్ట్ ఇస్తే రాసుకోడమే తప్ప రోజులు, నెలల తరబడి రిపేర్ చేయకుండా, మ్యాన్ పవర్ లేదని, మెటీరియల్ లేదని కాలం వెల్లదీస్తున్నారని అన్నారు. డ్రైనేజీ, తలుపులు, కిటికీల చిన్న చిన్న రిపేర్లకు సైతం రోజుల తరబడి సివిల్ ఆఫీస్ చుట్టూ తిరగాల్సి వస్తుందని అన్నారు. మహాకవి పోతన కాలనీ సివిల్ సూపర్ వైజర్‌ను వెంటనే తొలగించాలని, ఏదైనా సమస్య మీద యాజమాన్యం స్పందించి ఆదేశాలిచ్చినప్పటికి పట్టించుకోకుండా చిన్న పనులకు కూడ కాలయాపన చేస్తున్నాడని, నిరక్ష్యంగా మాట్లాడుతున్నా డని తెలిపారు. సరిపడా నీళ్ళు రావడం లేదని, మినరల్ వాటర్ ప్లాంట్ నిర్వహణ సరిగా లేదని, రూఫ్‌లు కారడం, పెచ్చులు పడడం జరుగుతుందని అన్నారు. డ్రైనేజీలు జాం అవుతున్నా యని, విచ్చలవిడిగా పందులు, కుక్కలు, కోతుల బెడద ఉన్నదని తెలిపారు. పలు మార్లు కరెంటు పోతుందని, సాయంత్రం కరెంటు పోతే సబ్ స్టేషన్‌లో ఎవరు ఉండరని, రాత్రి డ్యూటీలో ఒవేళ కరెంటు పోతే ఆడవాళ్లు భయంగా గడుపుతున్నారని అన్నారు. వెంటనే సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుంట ప్రవీణ్, వినయ్, సోమారపు వెంకన్న తదితరులున్నారు.

పెద్దపల్లి వార్త

## పెద్దపల్లి జిల్లాలో 22.5మి.మీ వర్షపాతం

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త

పెద్దపల్లిజిల్లాలో ఆదివారం 22.5మి.మీటర్ల వర్షాపాతం నమోదయ్యింది. ధర్మారం మండలంలో 15.7మి.మీ, పాలకుర్తిలో 12.8మి.మీ, అంతర్గాంలో 16.5మి.మీ, రామగుండంలో 16.6మి.మీ, రామగిరిలో 19.9మి.మీ, కమాన్‌పూర్‌లో 15.3మి.మీ, పెద్దపల్లిలో 25.9 మి.మీ నమోదయ్యింది. అదేవిధంగా జూలపల్లిలో 24.8మి.మీ, ఎలిగేడులో 26.2 మి.మీ, సుల్తానాబాద్‌లో 29.4మి.మీ, ఓదెలలో 34.0మి.మీ, శ్రీరాంపూర్‌లో 37.7మి.మీ, ముత్తారంలో 32.9మి.మీ, మంథనిలో 7.5 మి.మీల వర్షాపాతం నమోదయినట్లు వాతావరణ శాఖ అధికారులు వివరించారు.

# ఘనంగా డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం వర్ధంతి

గోదావరిఖని, ప్రభాతవార్త

భారత రత్న, మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం వర్ధంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ప్రేమ చారిటబుల్ ట్రస్ట్, పర్ఫెక్ట్ ఎడ్యుకేషనల్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక అడ్డగుంట్టపల్లిలోని ప్రధాన కూడలి వద్ద గల డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం విగ్రహంను శుద్ధి చేసి, క్షీరాభిషేకం చేసి, పూలమాలలు వేసి, ఒక నిమిషం మోనం పాటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేపర్ బాయ్ నుండి దేశపు అత్యున్నత పదవిని అధిష్టించిన మేధావి మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం అని అన్నారు. రాష్ట్రపతి పదవికి ముందు ఇస్రోలో ఏరోస్పేస్ ఇంజనీర్‌గా పనిచేశాడని, భారత దేశపు మిస్సైల్ మ్యాన్‌గా పేరుగాంచాడని, ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. క్షిపణి సాంకేతిక అభివృద్ధికి విశేష కృషి చేసిన మహనీయులు కలాం అని అన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి ఆయన సేవలను ఆదర్శంగా తీసుకొని ప్రాంతానికి, దేశానికి వారి వారి రంగాలలో సేవలను అందించాలని కోరారు. ఆ తరువాతమాట్లాడినారు. అబ్దుల్ కలాం మన దేశ సంస్కృతి, సంప్రదాయాలను ఎంతగానో ఇష్టపడిన మహనీయుడు అని తెలిపారు. క్షిపణి ప్రయోగ వాహన సాంకేతికత అభివృద్ధికి కృషిచేశాడని, భారతదేశ పోఖ్రాన్ అణు పరీక్షలలో కీలకమైన, సంస్థాగత, సాంకేతిక పరిశోధనలు విజయవంతం చేసి, రాజకీయ పాత్ర పోషించాడని వర్ణించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కార్పొరేటర్లు, నాయకులు పాతపల్లి లక్ష్మి ఎల్లయ్య యాదవ్, బాల రాజకుమార్, ట్రస్ట్ నిర్వహకులు దాసరి స్వప్న మహేష్, శ్రీరామ విద్యానికేతన్ హైస్కూల్ ప్రిన్సిపాల్ సూర్య దేవర జ్యోతి, స్థానికులు సాగర్, శ్రీధర్, రవి తదితరులున్నారు.



## దహన సంస్కారాలకు ఆర్థిక సహాయం

సుల్తానాబాద్ ప్రభాతవార్త



మున్సిపల్‌సుల్తానాబాద్ మున్సిపల్ కార్యాలయంలో పారిశుద్ధ కార్మికుడిగా పనిచేస్తున్న మామిడిపల్లి ప్రవీణ్ అనారోగ్య కారణంగా మరణించిన సందర్భంగా దహన సంస్కారాలకు మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ ఆదేశానుసారం పదివేల రూపాయలు మృతుని కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ నాగరాజు, మున్సిపల్ సిబ్బంది రాజ్ కుమార్, శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఖని నుంచి ప్రత్యేక లగ్జరీలో బయలు దేరిన యాత్రికులు

గోదావరిఖని, ప్రభాతవార్త



గోదావరిఖని ఆర్టీసీ డిపో నుండి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని అన్నవరం, సింహాచలం, భీ మేశ్వరం, విజయ వాడ కనకదుర్గ అమ్మవారి దర్శనానికి ఆదివారం ప్రత్యేక లగ్జరీ బస్సు ద్వారా యాత్రికులు భక్తులు బయలుదేరారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ నాగభూషణం జెండా ఊపి బస్సును ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యాత్రికుల సౌకర్యార్థం ప్రత్యేక రౌండ్ ట్రిప్ బస్సు సౌకర్యం కల్పించామని, ఇప్పటికే నాలుగు ప్రత్యేక బస్సులు ద్వారా అరుణాచలం, బీదర్ తదితర ఏరియాలలో గల ప్రత్యేక ఆలయాలలో దర్శనాలకు భక్తులు తరలి వెళ్లారని తెలిపారు. శ్రావణమాసాన్ని పురస్కరించుకొని మొదటి సోమవారం అన్నవరంలో ప్రత్యేక పూజలు, దర్శనార్థం 3500 రూపాయలతో ప్రత్యేక రౌండ్ ట్రిప్ యాత్ర బస్సు ప్రారంభించామని, భవిష్యత్తులో కూడా మరిన్ని ప్రత్యేక దర్శన స్థలాలు, యాత్ర స్థలాలకు బస్సులు ఏర్పాటు చేస్తామని, ప్రజలు, భక్తులు, యాత్రికులు యాత్రల వివరాలకు 7013504982 నెంబర్‌లో సంప్రదించాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిఎం కోరారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ అసిస్టెంట్ మేనేజర్ గీతాకృష్ణ, సూపరిం డెంట్ అమృత పాల్గొన్నారు.

## సిపిఎం జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు ప్రారంభం

గోదావరిఖని, ప్రభాతవార్త

సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న పార్టీ శాఖల కార్యదర్శులకు రెండు రోజులపాటు రాజకీయ శిక్షణా తరగతులు గోదావరిఖనిలోని శ్రామిక భవన్లో ఆదివారం ప్రారంభం అయ్యాయి. మొదటి రోజులు క్లాసుల్లో సిపిఎం పార్టీ కార్యక్రమంను సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రవెల్లి ముత్యారావు, భారత కమ్యూనిస్టు పార్టీ ఉద్యమ చరిత్రను సిపిఎం జిల్లా కార్యదర్శి వై.యాకయ్య బోధించారు. రేపు జరిగే క్లాసులో సిపిఎం పార్టీ నిర్మాణం, పార్టీ 24వ మహాసభ నిర్దేశం కార్యాచరణ వర్క్ షాప్‌లో సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు ఎస్.వీరయ్య పాల్గొని శాఖలకు దిశానిర్దేశం చేస్తారు. ఈ క్లాసులకి సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎం.బిక్షపతి ప్రిన్సిపాల్‌గా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వై.యాకయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రవెల్లి ముత్యంరావు, ఎ.మహేశ్వరి, వేల్పుల కుమార స్వామి, జిల్లా కమిటీ సభ్యులు ఎన్.బిక్షపతి, బి.గణేష్, ఏం.సారయ్య, నెర్వెట్ల నర్సయ్య, భాగ్యలక్ష్మి మ్మ, జి.లక్ష్మారెడ్డి, టీ.మల్లేష్, వెంకట స్వామి



## మెగా ఉచిత వైద్య శిబిరం

గోదావరిఖని, ప్రభాతవార్త



మల్కాపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో శ్రీభగవతీ యూత్ ఆధ్వర్యంలో సన్ రైజ్ ఆసుపత్రి కరీంనగర్ వారి సహకారంతో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు బిపి, షుగర్, కంటి చూపు, ఈసిజి, జనరల్ చెకప్ చేపట్టారు. ఈ శిబిరంలో 335 మంది పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం వారికి వైద్యులు మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు పి.దామోదర్, రమణి, సతీష్, వెంకటేష్‌తోపాటు భగవతీ యూత్ సభ్యులు కంకటి రవి గౌడ్, ఒల్లాల సురేష్, మామిడాల చంద్రయ్య, బొద్దున శ్రీనివాస్, నస్పూరి రమేష్, సలీం, పోరండ్ల తిరుపతి, ఆడేపు రమేష్, పైడా సాయి, మామిడాల గణేష్, కొంతం సాయినాథ్, రహీం, పొన్నం విజయ్, ఈదునూరి శ్రీకాంత్, దుర్గ ప్రసాద్ గౌడ్ తదితరులున్నారు.

# ప్రజల మీద యుద్ధం.. కేంద్ర ప్రభుత్వ పాశవిక చర్య

## సంపాదకులు ఎన్ వేణుగోపాల్

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:



భారత గడ్డపై పుట్టిన బిడ్డలందరూ.. భారతీయులమే కదా.. అలాంటప్పుడు అణగారిన ప్రజల కోసం జీవితాలను త్యాగం చేస్తూ ఆదివాసీ ప్రజల హక్కులను కాపాడేందుకు వారి ప్రకృతి వనులను వారికే దక్కేవిధంగా అండగా నిలిచిన విప్లవకారుల మీద ఆదివాసీ ప్రజల మీద భారత ప్రభుత్వం యుద్ధం ప్రకటించడం.. ఎదురుకాల్పుల పేరిట ఎన్‌కౌంటర్‌లు చేయడం కేంద్ర ప్రభుత్వ పాశవిక చర్యలు అని, వీక్షణం సంపాదకులు ఎన్ వేణుగోపాల్ తీవ్రంగా దుయ్యబట్టారు. ఆదివారం కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గ కేంద్రంలో ఆవునూరి సమ్మయ్య రచించిన.. జ్ఞాపకాల ఊరేగింపు పుస్తకావిష్కరణకు వచ్చిన వేణుగోపాల్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వంద వైఖరి, నిరంకుశ విధానాల పట్ల ఆయన నిరసన వ్యక్తం చేసారు. 2024 జనవరి 21 నుండి కేంద్ర ప్రభుత్వం మోడి, అమిత్‌షాల ఆధేశాలతో భద్రత బలగాలు ఆదివాసీలకు అండగా నిలిచిన మావోయిస్టులను ఏకపక్షంగా ఎదురుకాల్పుల్లో కాల్చి చంపడం ప్రజాస్వామ్యమవుతుందా..? అంటూ వేణుగోపాల్ సూటిగా ప్రశ్నించారు. భద్రత బలగాలు ఆదివాసీ ప్రజలు, మావోయిస్టులు అందరూ భారతీయులే కదా..? పరాయిదేశస్తులు ఎవరు కాదు కాదా..? అపరేషన్ కగార్ పేరుతో విప్లవాలను అంతమొందించడం సరైంది కాదన్నారు. ఆపరేషన్ కగార్‌లో మొట్టమొదటి హత్య ఆదివాసీ మహిళ పసిబిడ్డకు పాలిస్తుంటే పోలీస్ కాల్పుల్లో మృతి చెందింది.. ఆ పసిగుడ్డే అన్న విషయాన్ని చరిత్ర మర్చిపోదని రచయిత వేణుగోపాల్ అన్నారు. ఇప్పటి వరకు గడిచిన 18మాసాల కాలంలో భద్రత బలగాలు, మావోయిస్టులు దండకారణ్యంలో తలదాచుకున్న వారిని వేటాడి, వెంటాడి వందల సంఖ్యలో ఎన్‌కౌంటర్ల పేరిట కాల్చి చంపితే ఈ సంఘటనలు రేపు ఏ చరిత్రతో రాస్తారో.. అందరూ ఆత్మవలోకనం చేసుకోవాలి. ఇప్పటి వరకు దండకారణ్యంలో 600పైగా మావోయిస్టులు ఎన్‌కౌంటర్‌లో చనిపోగా, అందులో ఆదివాసీ అమాయక ప్రజలు ప్రాణాలు వదిలారని వీక్షణం సంపాదకులు వేణుగోపాల్ తీవ్రంగా దుయ్యబట్టారు. చనిపోయిన వారిలో అంత 12, 13, 16 సంవత్సరాల లోపు వారేనని వేణుగోపాల్ అన్నారు. సమాజంలో దోపిడి, అణిచివేత, అరాచకాలు ఉన్నంత కాలం విప్లవాలు పుట్టుకస్తునే ఉంటాయని ఇప్పటికి 60-70 సంవత్సరాలుగా భారత గడ్డపై ఉద్యమాలు ఎదో ఒక మూల నడుస్తునే ఉన్నాయన్నారు. ఉద్యమాలను అనిచివేయడానికి కేంద్ర ప్రభుత్వం 2026 మార్చి 31 లాంటి టార్గెట్‌లు పెట్టడం, ఇన్ఫార్లను ఏర్పాటు చేసుకుని ప్రలోభాలు పెట్టడం చరిత్రలో వీటికి అదిరి.. బెదిరి ఉద్యమాలు సమసిపోయిన చరిత్రలు ఎక్కడలేవన్నారు. ఏళ్ల తరబడి సహజ వనరులను నమ్ముకుని అరణ్యంలో జీవిస్తున్న ఆదివాసీల నుండి గుంజుకుని, కార్పోరేట్ సంస్థలకు కట్టబెట్టలన్న పాలక ప్రభుత్వాల నిర్ణయం దుర్మార్గమని వేణుగోపాల్ నిప్పులు చెరిగారు. అణగారిన ప్రజల అనిచివేతకు గురికాబడిన ప్రజలు దోపిడికి గురైన ప్రజల వెంట చరిత్రలో నాటి నుండి నేటి వరకు కల సంస్థలు సాహిత్య సంస్థలు కవులు, కళాకారులు, రచయితలు ఎప్పుడు ప్రజల పక్షాన సమాజంలో వారి పాత్రను పోషించాలని రచయిత వేణుగోపాల్ విజ్ఞప్తి చేసారు. దేశంలో ఈశాన్య రాష్ట్రాలలో అక్కడ ఉన్న ఉద్యమకారులతో, ఉద్యమ సంస్థలతో పక్కన ఉన్న పాకిస్తాన్‌తో శాంతి చర్చలు జరిపినప్పుడు దేశంలో అంతరంగిక ఉన్న మావోయిస్టుల సమస్యను భారత ప్రభుత్వం ఎందుకు భూతద్దంలో చూస్తుందో.. సమాజానికి అర్దం కావడం లేదన్నారు. మావోయిస్టులు రెండు మెట్లు దిగివచ్చి, శాంతి చర్చలకు సిద్దమని ప్రకటించినప్పటికి కేంద్ర ప్రభుత్వం చర్చలకు సానుకూలత చూపకపోవడం దురదృష్టకరమన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం మావోయిస్టుల సమస్యను శాంతి భద్రతల సమస్యల కాకుండా సామాజిక సమస్యగా గుర్తించి శాంతి చర్చలకు సిద్దం కావాలని కేంద్ర ప్రభుత్వాన్ని వేణుగోపాల్ డిమాండ్ చేసారు.

## హుజురాబాద్ డివిజన్ లియాఫి సంఘం అధ్యక్షునిగా సంపత్‌రావు..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:



కరీంనగర్ జిల్లా హుజురాబాద్ డివిజన్‌లోని లియాఫి (ఎల్ఐసి) సంఘం ఎన్నికలు పట్టణంలోని మధువాని గార్డెన్‌లో ఆదివారం ఆశేశంగా తరలివచ్చిన జీవిత భీమా సంస్థ ఏజెంట్లు, డెవలప్‌మెంట్ అధికారుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. లియాఫి సంఘంలో జరిగిన ఎన్నికల్లో 312 ఓట్లు పోల్ అయ్యాయి. అధ్యక్షునిగా జమ్మికుంట మండలం శాయంపేటకు చెందిన ముకిరాల సంపత్‌రావు గెలుపొందగా, ప్రధాన కార్యదర్శి మునిగాల సమ్మారావు గెలుపొందారు. కోశాధికారిగా గంట సంపత్ గెలుపొందారు. సంపత్‌రావుకు 157 ఓట్లు రాగా, ఆయన ప్రత్యర్ధి పంజాల ప్రభాకర్‌కు 154 ఓట్లు వచ్చాయి. మూడు ఓట్ల తేడాతో సంపత్‌రావు గెలుపొందినట్లు ఎలక్షన్ అధికారులు ప్రకటించారు. అనంతరం గెలుపొందిన నాయకులకు పూలమాలలు వేసి ఘనంగా సత్కరించి, నిబంధనలకు లోబడి ఎన్నికలు నిర్వహించిన అధికారులు గెలుపొందిన వారిచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా అధ్యక్షునిగా ఎన్నికైన ముకిరాల సంపత్‌రావు మాట్లాడుతూ లియాఫి సంఘం సభ్యుల చిరకాల సమస్యల కోసం తనవంతుగా అందరి సహాకారంతో ముందుండి పరిష్కరిస్తానని, అందరికి అండగా ఉంటానని సంపత్‌రావు హామీ ఇచ్చారు. తనను గెలిపించిన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లియాఫి కరీంనగర్ డివిజన్ నాయకులు, ఎల్ఐసి ఏజెంట్లు పలువురు పాల్గొన్నారు.

### న్యాయవాది సుధాకర్ ను సన్మానించిన బిజెపి నాయకులు

*రేగొండ జూలై 17 ప్రభాతవార్త :*

మండల కేంద్రానికి చెందిన న్యాయవాది బొట్ల సుధాకర్ ఇటి వాళ్ళ జిల్లా కోర్టులో గవర్నమెంట్ ఫీడర్ గా నియమితులైన సందర్భంగా బిజెపి నాయకులు ఆయనను సన్మానించారు. ఆదివారం మండల కేంద్రంలోని న్యాయవాది సుధాకర్ స్వగృహంలో బిజెపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు.

## కాంగ్రెస్ ప్రజలను మాటలతో మోసం చేసింది

### - స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలి

### -బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్

వీణవంక, ప్రభాత వార్త:



కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల్లో అధికారంలోకి రావడానికి వాగ్దానం చేసిన హామీలన్నింటిని అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు దండు కొమురయ్య అన్నారు. ఆదివారం వీణవంక మండలం కేంద్రంలో మండల బిజెపి అధ్యక్షుడు బత్తిని నరేష్ అధ్యక్షతన స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల సమావేశం జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన కౌన్సిల్ సభ్యుడు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన పేరిట ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి చేతులు దులుపుకోవడం తప్పా ప్రజలకు చేసిన మేలు ఏమీలేదని విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ది పొందడానికి బిసి లకు 42 శాతం రిజర్వేషన్ తో అంశముతో రాజకీయ నాటకాలు మొదలు పెట్టిందని విమర్శించాడు. దీంతో ముస్లింలకు పది శాతం రిజర్వేషన్ లు వర్తించే విధంగా చేపట్టిందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. గ్రామ, మండలాల్లో కేంద్ర ప్రభుత్వం నిధులతోనే అభివృద్ధి జరుగుతుందని ప్రజలకు అర్థమైందని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాషాయ జెండా ఎగురవేసి సత్తా చాటాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పుప్పాల రఘు, జిల్లా కార్యదర్శి నర్సింహా రాజు, సీనియర్ నేతలు గొట్టేముక్కుల సంపత్ రావు, లింగారెడ్డి, దాసారపు రాజు, ఉడుత కుమార్, దామోదర్, ముత్యాల రవీందర్, వీరస్వామి, నాగరాజు, మోటం శ్రీను, గోపినాథ్, వెంకటేష్ తో పాటు మోర్చాల అధ్యక్షులు, నాయకులు, శక్తి కేంద్రాల ఇంచార్జిలు, బూత్ కమిటి అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చొప్పదండి వార్త



## అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదు

### అర్చక ఉద్యోగ సంఘం వెల్ఫేర్ సభ్యులు జక్కాపురం నారాయణ స్వామి

చొప్పదండి ప్రభాతవార్త



అర్చక సంక్షేమం ద్వేయంగా నిరంతరం పనిచేసే గంగు ఉపెంద్ర శర్మపై అనుచిత వ్యాఖ్యలు తగదని అర్చక ఉద్యోగ వేల్ఫేర్ బోర్డు సభ్యులు జక్కాపురం నారాయణ స్వామి అన్నారు.రాష్ట్ర డిడిఏన్ ఉపాధ్యక్షుడు సింహాచలం ప్రభాకర చార్యులు కరీంనగర్ జిల్లా ధూప దీప నైవేద్య సంఘం అధ్యక్షులు నాగరాజు సంపత్ కుమారాచార్యులతో కలిసి ఆదివారం స్థానిక విలేఖర్లతో మాట్లాడారు.రాష్ట్ర అర్చక సమెక్య వ్యవస్థాపకులు గంగు ఉపెంద్రశర్మపై టీ.వేంకటాద్రి చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. డిడిఏన్ అర్చకుల గౌరవం వేతనం 2500 నుండి 6000 పెంపు చేసిన ఘనత అర్చక సమాఖ్య పెద్దలకే చేందుతుందని గుర్తుచేశారు .అందుకుసంబంధించిన జీవోలో అర్చక సమాఖ్య పెద్దల అభ్యర్థన మేరకే అని జీవో లో ఉందన్నారు .కావాలంటే సదరు జివో పరిశీలించాలన్నారు.మాజి సిఎం బ్రాహ్మణ పరిషత్ భవన ప్రారంభోత్సవానికి వచ్చిన సందర్భంలో గంగు ఉపేంద్ర శర్మ విజ్ఞప్తి మేరకే పదివేల రూపాయల పెంపు ప్రకటన మంజూరు చేయడం జరిగిందన్నారు. వేంకటాద్రి లేనిపోని మాటలు మాట్లాడి అర్చకులను మభ్యపెట్టే సమాచారం అందించకు అని అన్నారు .ఇటీవల చేసిన యాగానికి కరీంనగర్ జిల్లా నుండి ఏ మండలం నుండి ఎన్ని రూపాయలు యాగం కొరకు పంపించారో మండలాల వారిగా వివరాలను బహిరంగపరచాలనీ వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సెలక్షన్ కమిటీ సభ్యులు సింహాచలం మురళీధర స్వామి చొప్పదండి మండల అధ్యక్షులు బైరి కృష్ణమూర్తి స్వామి అర్చకులు జనగామ సత్యనారాయణ బైరీ వెంకటస్వామి తిరునహరి శ్రీనివాసాచార్యులు పాల్గొన్నారు.

## జీవితంపై విరక్తితో వృద్ధుని ఆత్మహత్య

చొప్పదండి-ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణంలోని సంతోష్ నగర్ కు చెందిన ఒక వృద్ధుడు జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన వెలుగులోకి వచ్చింది పోలీసులు అందించిన వివరాల ప్రకారం చొప్పదండి పట్టణానికి చెందిన ఎనగందుల లక్ష్మణ్ గత కొద్ది కాలంగా అనారోగ్య సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాడు ఆయన ఈ నేపథ్యంలో ఆత్మహత్యకు పాల్పడ్డాడు మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు

# రామన్నపేటలో కెసిఆర్ కిట్ల పంపిణీ

చందుర్తి జులై 27 ప్రభాతవార్త



చందుర్తి మండలం రామన్నపేట గ్రామంలో కెసిఆర్ కిట్లను ఆదివారం మాజీ సర్పంచ్ దుమ్ము అంజయ్య పంపిణీ చేశారు,బీ ఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన సందర్భంగా గ్రామానికి అందజేసిన కేసీఆర్ కిట్లను బాలింతలకు పంపిణీ చేశారు, ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ అంజయ్య మాట్లాడుతూ కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో బాలింతలకు కెసిఆర్ కిట్లను అందించేవారని ఈ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేసిందని కేటీఆర్ జన్మదిన సందర్భంగా ఈ కిట్లనుఅందజేయడం జరిగిందన్నారు,ఈ కార్యక్రమంలో నాయకులు పోతరాజు నగేష్, గుడిసె రమేష్, తిప్పని అజయ్, తిరుపతి, పోతరాజు నరేష్, రాజిరెడ్డి, తిప్పని రాజయ్య, చింతం దేవయ్య, దుద్యాల లచ్చిరెడ్డి, పరంజ్యోతి గంగాధర్,జీవన్, గంగాధర్, బొడ్డు దేవ మల్లు,పోతరాజు నారాయణ,మల్లేశం,బొడ్డు బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఈటల సారథ్యంలో.. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపిదే గెలుపు

## - మండల కార్యదర్శి లక్ష్మి

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:



కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలో నాటి నుండి నేటి వరకు జరిగిన అభివృద్ధి ఈటల రాజేందర్ హయాంలోనే జరిగిందన్న నగ్న సత్యం నియోజకవర్గ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నాటుకుపోయిందని, రేపు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మాజీ మంత్రి, మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ సారథ్యంలోనే హుజురాబాద్ నియోజకవర్గంలో విజయం సాధిస్తామని హుజురాబాద్ మండల భారతీయ జనతా పార్టీ కార్యదర్శి పంజాల లక్ష్మి అన్నారు. హుజురాబాద్ మండలంలో ఎక్కడ చూసిన, ఏ గ్రామానికి వెళ్లిన ఈటల రాజేందర్ ఆ గ్రామాలకు సమకూర్చిన మౌలిక సదుపాయాలు అద్దంలా దర్శనమిస్తుంటాయని ఆమె అన్నారు. మండలంలోని అన్ని గ్రామాలలో గత 20 సంవత్సరాలుగా మాజీ మంత్రి ఈటల రాజేందర్ మహిళా సాధికారత కోసం ఆయన చేసిన కృషి మహిళలకు ఆయన ఇచ్చిన విలువ వారి గుండెల్లో నాటుకుపోయిందన్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర, జిల్లా అధిష్టానాల ఆధేశాల మేరకు కట్టుబడి పనిచేస్తుందన్నారు. బిజెపిలో గ్రూప్‌లు, ఆదిపత్యపోరు అనేది లేదన్నారు. అన్ని రాజకీయ పార్టీలకు ప్రజలు అవకాశం ఇచ్చారని రేపు జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అధిష్టానం నియమ నిబంధనలకు కట్టుబడి ఈటల రాజేందర్ సారథ్యంలో గడప గడపకు తిరిగి వార్డు మెంబర్ స్థాయి నుండి సర్పంచ్ వరకు, ఎంపిటిసి నుండి ఎంపిపి వరకు, జెడ్పిటిసి మొదలుకుని జెడ్పి చైర్మన్ వరకు ఈ సారి బిజెపి పార్టీ కైవసం చేసుకుంటుందని మండల కార్యదర్శి పంజాల లక్ష్మి తేల్చి చెప్పారు. గడిచిన 20మాసాలలో హుజురాబాద్ మండలంలో ఎక్కడ చూసిన గ్రామాలలో సమస్యలు పడకేసాయని, స్థానికంగా ప్రజాప్రతినిధులు లేక అభివృద్ధి పనులు ముందుకు సాగడం లేదని లక్ష్మి ఆవేదన వ్యక్తం చేసారు. రాష్ట్ర ప్రభుత్వం ఏ మాత్రం తత్సారం చేయకుండా సకాలంలో స్థానిక సంస్థలకు ఎన్నికలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేసారు. ఈ స్థానిక ఎన్నికలతో పాటు తెలంగాణ రాష్ట్రంలో ఇక నుండి గెలుపు విజయం ఎన్నిక ఏదైన అక్కడ కాషాయ జెండా ఎగురుతుందని లక్ష్మి ఆశాభావం వ్యక్తం చేసారు. బిజెపి పార్టీ హుజురాబాద్ మండలంలో ఐకమత్యంగా ముందుకు సాగుతుందని ప్రజల ఆశీస్సులు అందుతున్నాయని, కొద్దిరోజుల్లో మాజీ మంత్రి ఈటల రాజేందర్ నియోజకవర్గంలో పర్యటించనున్నారని బిజెపి నేత పంజాల లక్ష్మి ప్రభాతవార్తకు తెలిపారు.

# మూడపల్లిలో వాహనాల తనిఖీ

## -డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు

చందుర్తి జులై 27 ప్రభాతవార్త



చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో ఆదివారం సాయంత్రం పోలీసులు తనిఖీచేపట్టి డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు, ఎస్సై జిల్లెల రమేష్ ఆధ్వర్యంలో విస్తృత తనిఖీలు చేపట్టారు, మద్యం తాగి వాహనాలు నడిపిన వారికి జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా ఎస్సై రమేష్ మాట్లాడుతూ వాహనదారులు మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు తప్పవన్నారు, ప్రతి ఒక్కరు తప్పకుండా డ్రైవింగ్ లైసెన్సు, వాహనాల కాగితాలు కలిగి ఉండాలన్నారు.

# రోడ్డు పక్కనే ప్రమాదకరంగా బావి

## భయందోళనలో ప్రయాణికులు

ప్రభాతవార్త కోనరావుపేట



కోనరావుపేట మండలంలోని మరిమడ్ల మానాల ప్రధాన రోడ్ పక్కనే ఉన్న ఓ పాత బావిస్థానికులకు,ప్రయాణికులకుభయాందోళన కలిగిస్తోంది. సరిగ్గా రహదారి అంచున ఉన్న ఈ బావికి గట్టి రక్షణ లేకపోవడంతో ఎప్పుడైనా ప్రమాదం జరిగే ప్రమాదం ఉందని గ్రామస్థులు, ప్రయాణికులు చెబుతున్నారు. ఏకలవ్య పాఠశాల విద్యార్థులు ఈ రోడ్ నుండి ప్రయాణించడంతో అధ్యాపకులు ఆందోళన చెందుతున్నారు., ఈ బావిని శాశ్వతంగా మూసివేయాలని లేదా రక్షణ గట్టి ఏర్పాటు చేయాలని గ్రామస్థులు అధికారులను వేడుకుంటున్నారు. ఇప్పటికే ఈ విషయంపై పలుమార్లు అధికారులకు సమాచారం ఇచ్చినప్పటికీ స్పందనలేదని గ్రామస్తులు తెలిపారు.ప్రజల ప్రాణాలు కీలకమని గుర్తించి తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# ఉద్యోగంలో చేసిన సేవలే చిరస్థాయి గుర్తింపు

## -అంకితభావంతో పనిచేసిన టీచర్ రాంరెడ్డి

## -జిల్లా విద్యాధికారి రాము

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ఈ నెల 31 న పదవి విరమణ చేయనున్న పోరండ్ల ప్రాథమిక పార్ధానోపాధ్యాయులు ఎన్నం రాంరెడ్డి అకింతభావంతో పనిచేశాడని జగిత్యాల జిల్లా విద్యాశాఖాధికారి కే. రాము అన్నారు.జగిత్యాల జిల్లా డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ అధ్యక్షులు, పోరండ్ల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్నం రాంరెడ్డి పదవీ విరమణ అభినందన కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. పదవి విరమణ కార్యక్రమం జగిత్యాల లోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో జరుగగా జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ వెళ్లి రాంరెడ్డిని అభినందించారు.అనంతరం జరిగిన సభలోజిల్లా విద్యాధిఖాధికారి కే. రాము ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఎన్నం రాంరెడ్డి తన 37 ఏళ్ల సుధీర్ఘ పదవి కాలంలో వృత్తి నిబద్ధతతో పనిచేషాడని కొనియాడారు.రాంరెడ్డి సింప్లిసిటీ గల వ్యక్తి అని పేర్కొన్నారు.ఉద్యోగులకు పదవి విరమణ తప్పదని చెబుతూ సర్వీసులో ఉన్న కాలంలో చేసిన సేవలు ఎల్లకాలం గుర్తుండిపోతాయని, రాంరెడ్డి సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని రామ్ సూచించారు. డిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సోమయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. లింగారెడ్డి, రాష్ట్ర మాజీ అధ్యక్షులు ఎం రఘు శంకర్ రెడ్డి, నారాయణ రెడ్డి,జిల్లా కార్యదర్శి నరేందర్,ఉద్యోగ సంఘలా నాయకులు కుటుంబ సభ్యులు, జిల్లా కార్యవర్గం టీచర్లు రాంరెడ్డిని ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు అయిలేనినరేందర్ రావు, వొడ్నాల రాజశేఖర్, మిర్యాల నాగేందర్ రెడ్డి,కందుకూరి రవిబాబు,జగిత్యాల మండల విద్యాధికారి గాయిత్రి,తంగళ్లపెల్లి ఎంపిడిఓ కుందారపు లక్షీ ్మనారాయణ, సుధా రాజేందర్,ఎన్నం నర్సింహ రెడ్డి, ముదుగంటి జనార్దన్ రెడ్డి, బండ భాస్కర్ రెడ్డి,రవీందర్ రావు, శ్రీధర్ రావు, హరిచరణ్ రావు, కిషన్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ వార్త

# న్యాయం కావాలంటూ మృతుని బంధువుల ధర్నా...రాస్తారోకో

రుద్రంగి ప్రభాత వార్త:



రుద్రంగి మండల కేంద్రానికి గత ఐదు రోజుల క్రితం చెందిన ఆదరవేణి ఆలియాస్ సిర్రం వెంకటి అనే వ్యక్తి స్థానిక నందివాగు వద్ద అనుమానస్పదంగా మృతి చెందగా ఇది హత్యేనంటూ ఆరోపిస్తున్నారు. పోలీసులు నిందునిపై ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదంటూ ఆదివారం మృతుని బంధువులు ఇందిరాచౌక్ ప్రాంతంలో ధర్నా, రాస్తారోఖో నిర్వహించారు. మాకు న్యాయం జరిగే వరకు లేచేది లేదంటూ పట్టుబట్టారు. మాకు నిందునితో విభేదాలు ఉన్నాయని, కావాలని పతకం ప్రకారమే హత్య చేసారని మృతుని భార్య కొమురవ్వ, కుమారుడు మహేందర్, కూతురు మంజూల ఆరోపించారు. ధర్న విషయం తెలుసుకున్న ఎస్ఐ శ్రీనివాస్ సంఘటన స్థలానికి చేరుకొని మృతుని బంధువులకు మీకు న్యాయం జరిగేల చూస్తామని తెలపడంతో ధర్నా విరమించారు. ఎస్ఐ ని వివరణ కోరగా మృతుడు అనుమానస్పదంగా మృతి చెందాడని కేసు నమోదు చేసామన్నారు. మృతునిది హత్యా లేకా ప్రమాదమా అన్న కోణాల్లో ధర్యాప్తు జరుపతున్నమన్నారు.

# చందుర్తిలో అబ్దుల్ కలాం వర్ధంతి వేడుకలు

చందుర్తి జులై 27ప్రభాతవార్త:



మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం 10 వర్ధంతి వేడుకలను చందుర్తి మండల కేంద్రంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు, మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య మాట్లాడుతూ, ప్రపంచం గర్వించదగ్గ గొప్ప శాస్త్రవేత్త యువతకు మార్గనిదేశకుడు అబ్దుల్ కలాం అని గుర్తు చేశారు, అబ్దుల్ కలాం ఆశయ సాధనకు కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మర్రి రాములు , నల్మాస్ రవీందర్ రెడ్డి, లింగంపల్లి రాములు, బత్తుల వంశీ, బత్తుల శ్రవణ్, అక్కనపెల్లి రాజేందర్, మర్రి చిన్న రాములు, లక్కర్స్ రాజేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# మత్తడి పోస్తున్న ఊరచెరువు

చెన్నారావుపేట, జులై 27, ప్రభాతవార్త

మండలంలోని ముగ్ధుంపురం ఊరచెరువు మత్తడి పోస్తూ పరవళ్లు తొక్కుతుంది. గత వారం రోజులుగా కురిసిన ఓ మోస్తారు భారీ వర్షాలతో చెరువులోకి వరద ప్రవహించింది. సమీపంలోని గురిజాల అక్కల్‌చెడ ప్రాంతాల్లోని చెరువులు, కుంటల నుండి వరద నీరంతా భారీగా ప్రవహించింది. దీంతో ముగ్ధుంపురం ఊర చెరువు పూర్తిస్థాయిలో నిండుకొని మత్తడి పోయసాగింది. రాత్రి నుండి మొదలుకొని మత్తడి ఆదివారం వరకు కొనసాగుతూనే ఉంది. కాగా ఇన్ని రోజుల పాటు వర్షాలు లేక చెరువులు నిండుతాయో లేవోనని ఆందోళన చెందిన ఆయకట్టు రైతన్నలు సంతోషం వ్యక్తం చేశారు.

# లాభాల ప్రకటన, చెల్లింపులో జాప్యమెందుకు

**ఎస్‌సిఇయూ ఆర్జీ 1 అధ్యక్ష, కార్యదర్శులు ఆరెపల్లి రాజమౌళి, మెండే శ్రీనివాస్**

**గోదావరిఖని, ప్రభాతవార్త:**





గత ఆర్థిక సంవత్సరం ముగిసి 4 నెలలు కావస్తున్న సింగరేణి యాజమాన్యం లాభాలను ప్రకటించడం, వాటాను చెల్లించడంలో ఎందుకు జాప్యం చేస్తుందని సిఐటియు అనుబంధ సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ ఆర్జీ 1 అధ్యక్ష, కార్యదర్శులు ఆరెపల్లి రాజమౌళి, మెండే శ్రీనివాస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణకే కొంగు బంగారంగా నిలుస్తూ రాష్ట్రం మొత్తానికి వెలుగులు చిమ్మడమే కాకుండా రాష్ట్ర అభివృద్ధిలోనూ పాల్పంచుకుంటున్న సింగరేణిలో గత ఆర్థిక సంవత్సరం వచ్చిన లాభాలను ఇప్పటికీ తెలియ జేయకపోవడంతో పలువురు కార్మికులు అసంతృప్తి తో ఉన్నారన్నారు. దీనికి తగినట్లుగానే గెలిచిన సంఘాలు లాభాలపై సరిసప్పుడు లేకుండా కేవలం పత్రికా ప్రకటనలకు పరిమితం అవుతుం డడంతో ఎన్నికల్లో గెలిస్తే యాజ మాన్యాన్ని ప్రశ్నించాలని గుసగుసలాడుతు న్నారని, ప్రతి సంవత్సరం యాజామాన్యం సంస్థకు వచ్చిన లాభాలను తెలియజేసిన అనంతరం ముఖ్యమంత్రి సహకారంతో వాటా నిర్ణయించిన అనంతరం కార్మికులకు చెల్లించడం ఆనవాయితీగా వస్తుందని, ఇప్పటికీ యాజమా న్యం లాభాలు ఎందుకు ప్రకటించడం లేదని కార్మికులు పలు విధాలుగా అనుమానాలు వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా గెలిచిన గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు యాజమాన్యంపై ఒత్తిడి తెచ్చే లాభాలు ప్రకటింపచేయాలని, తాము ప్రతిపక్షంలో ఉన్నప్పుడు డిమాండ్ చేసినట్లు ఖర్చులు పోగా మిగిలిన లాభాలపై గతంలో మాదిరి కాకుండా 35శాతం వాటా చెల్లించాలని, లేదంటే కార్మికుల ముందు ఆబాసు పాలవుతారని, ఆందోళనలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు.

## సీమంతం షార్ట్ ఫిలీం పోస్టర్ ఆవిష్కరణ

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



అసవి క్రియేషన్స్ అమేజింగ్ స్టార్ అశోక్ వేముల సహజ నటి రాధిక అభినయంలో కిరణ్ స్వీయ రచన దర్శకత్వంలో నిర్మించిన సీమంతం పోస్టర్ తెలంగాణ షార్ట్ ఫిలిం నిర్మతల మండలి ఆధ్వర్యంలో కరీంనగర్‌లోని నిర్మత మండలి కార్యాలయంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా కాసర్ల హనుమంతు, కనపర్తి శ్రీనివాస్ మాట్లాడుతూ విభిన్నమైన కథ అంశాలు విభిన్న పాత్రలు పోషిస్తూ ఈ సీమంతం షార్ట్ ఫిలీంతో వస్తున్న వారు మరింత పేరు ప్రఖ్యాతలు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తంగెడ అశోక్ రావు, కనపర్తి శ్రీనివాస్, కాంతాల చిరంజీవి రెడ్డి, కనవేణి శ్రీనివాస్, దూస కుమారస్వామి, అశోక్ వేముల, రాణి, కాసర్ల హనుమంతు, కలర్ సత్తన్న, గొట్టె మహేష్, కనపర్తి రాజు, గౌతం తదితరులున్నారు.

## రాష్ట్ర స్తాయిలో పెద్దపల్లి జిల్లా బాక్సర్ల సత్తా

**ఓదెల, ప్రభాతవార్త:**




గత మూడు రోజుల నుండి షేక్ పేట హైదరాబాద్ లో జరుగుతున్న రాష్ట్ర స్థాయి బాక్సింగ్ ఛాంపియన్ పోటీలలో పెద్దపల్లి జిల్లా తరపున పాల్గొన్న ఓదెల మండలంలోని దాసరి పద్మా హన్మయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కనగర్తి విద్యార్థులు ఐదుగురిలో ముగ్గురు పథకాలు సాధించారు. పిట్టల వర్షిత 58,61 కేజీ ల విభాగంలో హైదరాబాద్ వర్సెస్ పెద్దపల్లి ఫైనల్ మ్యాచ్ లో ఓటమి తో సిల్వర్ మెడల్ సాధించింది. ముద్దమల్ల అజయ్ కుమార్ 52, 55 కేజీ ల విభాగం లో అదిలాబాద్ వర్సెస్ పెద్దపల్లి సెమీ ఫైనల్ మ్యాచ్ లో ఓటమి చెంది బ్రాంజ్ మెడల్ సాధించాడు. కొలిపాక అక్షర 35,37 కేజీ ల విభాగం లో రంగారెడ్డి వర్సెస్ పెద్దపల్లి సెమీ ఫైనల్ మ్యాచ్ లో ఓడి బ్రాంజ్ మెడల్ సాధించారు .పాల్గొన్న ఐదుగురు విద్యార్థుల్లో 3 ముగ్గురు రాష్ట్ర స్థాయి లో పథకాలు సాధించి బాక్సింగ్ పోటీల్లో పెద్దపల్లి జిల్లా సత్తా ను చాటారు. ఒకే పాఠశాలకు చెందిన విద్యార్థులు పథకాలు సాధించడం పట్ల జిల్లా యువజన క్రీడల శాఖా అధికారి ఏ సురేష్ ,ఓదెల ఎంఈఓ వై. రమేష్ ,విద్యార్థులకు ,ఫిజికల్ డైరెక్టర్ శ్రీ విష్ణు ను అభినందించారు .పాఠశాల అధ్యాపక బృందం కనగర్తి గ్రామస్తులు రాష్ట్ర స్థాయిలో పథకాలు సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

## పిఎం కిసాన్ పథకం కింద రైతులందరికీ పెట్టుబడి సహాయం అందించాలి

**ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు మద్దెల దినేష్**

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



పిఎం కిసాన్ పథకం కింద రైతులందరికీ పెట్టుబడి సహాయం అందించాలని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు మద్దెల దినేష్ అన్నారు. దేశంలో ఉన్న రైతులకు ప్రధాన మంత్రి కిసాన్ పథకం కింద రైతులందరికీ 2019 జనవరి 31 వరకు పట్టాలున్న వారికి మాత్రమే కేంద్ర ప్రభుత్వం పెట్టుబడి సహాయం అందిస్తుందని, 2019 ఫిబ్రవరి నుంచి 2025 జూన్ వరకు భూమి కలిగి పట్టాలున్న రైతులకు పెట్టుబడి సహాయం అందడం లేదని, కట్ ఆఫ్ డేట్‌ను తొలగించి మిగతా రైతులకు కూడా పెట్టుబడి సహాయం అందించాలని కోరారు. ఈ మేరకు దేశ ప్రధానమంత్రి నరేంద్రమోడీకి, కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి శివ రాజ్ చౌహాలకి లేఖ రాసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే 2019 ఫిబ్రవరి నుంచి 2025 జూన్ వరకు భూమి కలిగి పట్టాలున్న రైతులకు పెట్టుబడి సహాయం అందించాలని ఆయన ప్రధానమంత్రి కి పంపిన లేఖలో దినేష్ కోరామని తెలిపారు.

## కాంగ్రెస్ పాలనపై విరక్తి చెందిన ప్రజలు

**స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు గెలుస్తారు**

**పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి**

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**




కాంగ్రెస్ పాలనపై ప్రజలు విరక్తి చెందారని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. ఎంఐఎం పట్టణ మాజీ అధ్యక్షుడు ఎండి.ముఖీమ్ తన అనుచరులతో కలిసి బిఆర్ఎస్ పార్టీలోచేరారు. పెద్దపల్లిలోని ఓ ప్రైవేట్ పంక్షన్ హాల్‌లో ఆదివారం జరిగిన సమావేశంలో మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరగా, ఆయన కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ 6 గ్యారంటీలు, 420 హామీలు ఇచ్చి గద్దెనెక్కిందని అన్నారు. అధికారంలోకి వచ్చాక పెన్షన్లు పెంచుతామని, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్‌లో తులం బంగారం ఇస్తామని, ఈనెల ప్రతి ఒక్క మహిళకు 2500 ఇస్తామని చెప్పి ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని పేర్కొన్నారు. వాటిని నెరవేర్చదాక కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులను, నాయకులను నిలదీయాలని అన్నారు. ఈ సారి స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు.

# మంథని వార్త

## జూనియర్ సివిల్ జడ్జిని సన్మానించిన ఇనుముల

**మంథని,ప్రభాతవార్త :**



ఉస్మానియా యూనివర్సిటీ లోని న్యాయ కళాశాల లో ఎల్.ఎల్.ఎం ప్రథమ సంవత్సరం చదువుతూ ఇటీవల ప్రకటించిన జ్యుడిషియరీ నియామక ఫలితాల్లో జూనియర్ సివిల్ జడ్జిగా ఎన్నికయిన సహచర విద్యార్థిని ధరావత్ సుష్మ ఆదివారం హైకోర్టు న్యాయవాది, లాయర్స్ ఇండియా ఆర్గనైజేషన్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ ఇనుముల సత్యనారాయణ అభినందనలు తెలిపి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ నేపథ్యం న్యాయ శాస్త్ర ప్రతిభకు అడ్డురాదనీ నిరూపించి జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికయిన సుష్మ మరింత ఉన్నత స్థానానికి ఎదగాలని ఆయన ఆశించారు. ఈ సందర్భంగా సహచర విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సహచర పీజీ విద్యార్థులు నరేష్ రాథోడ్, ప్రభావతి,నవీన్ కుమార్,ఆనంద్, వేణుగోపాల్, సువర్ణ, శరత్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## కరెంటు స్తంభాలతో పొంచి ఉన్న ప్రమాదం

**మంథని,ప్రభాతవార్త:**



మంథని మున్సిపల్ పరిధిలోని ఆరవ వార్డు బోయినిపేటలో ఇనుప కరెంటు స్తంభాలతో కాలనీ వాసులు భయాందోళనలకు గురవుతున్నారు. గత వారం రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు కరెంటు ఇనుప స్తంభాలు ఉండడంతో ఎక్కడ షాకుకు గురవుతామని భయపడుతున్నారు. రోడ్డు పక్కనే కరెంటు స్తంభం ఉండడంతో చిన్నపిల్లలు తెలియక దానిని ముట్టుకుంటే కరెంటు షాక్ తగిలే ప్రమాదం ఉందని అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా కూడా పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు పక్కనే ఉన్న కరెంటు ఇనుప స్తంభాలను తొలగించాలని బోయిన్ పేట వాసులు కోరారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ ఎఐటియుసి నేతకు పరామర్శ

**గోదావరిఖని, ప్రభాతవార్త.**



సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) జిడికె 1వ ఇంక్లైన్ ఫిట్ సహాయ కార్యదర్శి కలవేణి రాజేష్ ఆదివారం గంగానగర్ మిలినియమ్ క్వార్టర్స్ ఏరియా దగ్గరలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి గోదావరిఖనిలోని సింగరేణి ఏరియా హాస్పిటల్ లో వైద్యం కోసం అడ్మిట్ అయ్యాడు. విషయం తెలిసిన ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్ పరామర్శించారు. రాజేష్ తలకు తీవ్ర గాయాలయ్యాయని, మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్‌లను ఎల్లా గౌడ్ కోరారు. పరామర్శించిన వారిలో ఎఐటియుసి 1వ ఇంక్లైన్ ఫిట్ సెక్రటరీ మానాల శ్రీనివాస్, నాయకులు నేరెళ్ళ తిరుపతి, దేవేందర్ రెడ్డి, విజయ్ కుమార్, పి.రమేష్ గౌడ్, ఎర్రగోల్ల చేరాలు తదితరులున్నారు.

## నిఘా నేత్రాలకు నేతల విరాళాలు

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలంలో నేరాల నియంత్రణకు సిసి కెమెరాల అవసరం అని, వీటికి దాతలు ముందుకు రావాలని ఎస్ఐ ఆవుల తిరుపతి ఇచ్చిన పిలుపు మేరకు వీణవంక మండల విండో చైర్మన్ మావూరపు విజయ భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, మాజీ జెడ్పీటీసీ వనమాల సాధవ రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి రాయ్‌శెట్టి లత శ్రీనివాస్ లు సిసి కెమెరాలకు 50 వేలు రూపాయలు విరాళాలను ఎస్ఐ ఆవుల తిరుపతి ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆ నేతలను ఎస్ఐ అభినందించారు.

## ఉచిత రక్తనాళాల వైద్య శిబిరానికి విశేష స్పందన

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి శత జయంతి వేడుకల సందర్భంగా



శ్రీ సత్యసాయి సేవా సంస్థలు, ఏషియన్ వాసుక్యులర్ హస్పటల్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఆదివారం జమ్మికుంట పట్టణంలో నిర్వహించిన ఉచిత రక్తనాళాల వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఇందులో భాగంగా వెరికోస్ వెయిన్స్, మెడ భాగంలో, పొట్ట భాగంలో మూసుకు పోయిన రక్తనాళాలను సరి చేయుట, శరీరంలోని ఏ భాగంలోని రక్తనాళాలకైనా యాంజియో ప్లాస్టి, చెక్కర వ్యాధి, డయాలసిస్ రోగులకు, భోదకాలకు ట్రీట్‌మెంట్ అందజేసి వైద్య పరీక్షలు నిర్వహించారు. సుమారు 250 మంది పేషెంట్స్ కి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. స్వామి వారి దయతో మునుముందు ఇంకా ఎక్కువ మొత్తంలో ప్రజలకు కావలసిన వైద్య సేవలని సంస్థ ద్వారా ఉచితంగా అందజేసే సేవలు తప్పకుండా నిర్వహిస్తామని జమ్మికుంట సేవా సమితి కన్వీనర్ సతీష్ కుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏషియన్ హాస్పిటల్ నుండి డాక్టర్ ప్రమోద వాస్కులర్ సర్జన్, కుమార్, స్రవంతి, ఆర్తి, కళ్యాణి హాస్పిటల్ స్టాఫ్ తో పాటుగా సత్యసాయి సేవా సంస్థల జిల్లా అధ్యక్షులు పి. లింగమూర్తి, జమ్మికుంట సత్యసాయి సేవా సమితి కన్వీనర్ గన్ను సతీష్ కుమార్, సేవాదళ్ సభ్యులు గనుప్రియ, సాయి సత్య శ్రీ, నిత్యశ్రీ, మాధురి, రాజేందర్, సాయి సేవకులు తదితరులు పాల్గొన్నారు.

## డీటీఫ్ జిల్లా అధ్యక్షుడిని సన్మానించిన టిజిఇజెఏసి నాయకులు

శుభాకాంక్షలు తెలిపిన జేఏసీ జిల్లా చైర్మన్ నాగేందర్ రెడ్డి.

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

డీటీఫ్ సంఘం జిల్లా అధ్యక్షులు మరియు పోరండ్ల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ ఎన్నం రామ్ రెడ్డి ఉద్యోగ విరమణ అభినందన సభ కు అతిథులుగా విచ్చేసిన టిజిఇజెఏసి జగిత్యాల జిల్లా చైర్మన్ శ్రీ మిర్యాల నాగేందర్ రెడ్డి మరియు కన్వీనర్ కందుకూరి రవిబాబు ఆధ్వర్యంలో ఉద్యోగులు శ్రీ రామ్ రెడ్డి గారిని సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయటం జరిగినది. ఈ సందర్బంగా టిజిఇజెఏసి జిల్లా చైర్మన్ శ్రీ నాగేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ (37) సంవత్సరాల సుదీర్ఘ సర్వీసులో ఉపాధ్యాయ వృత్తి లో మరియు సంఘ నాయకునిగా వారు చేసిన సేవలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో డీటీఫ్ జిల్లా కార్యదర్శి నరేందర్, టిఎన్జిఓ సంఘ నాయకులు సాహెద్ బాబు, రాజేశం, సుగుణాకర్, మల్లేశం, వంశీ కృష్ణ, ఉద్యోగులు పాల్గొన్నారు.



## ఘనంగా రిజర్వేషన్ డే వేడుకలు

పెగడపల్లి, ప్రభాతవార్త:



మండలంలోని నామాపూర్ గ్రామంలో ఆదివారం అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో రిజర్వేషన్ డే ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేష్ రక్షక్ , దయ్య రఘు వీర్ మాట్లాడుతూ 1902 జులై ఛత్రపతి సాహు మహారాజ్ భారతదేశంలో మొట్టమొదటి సారిగా అణగారిన కులాలకోసం రిజర్వేషన్ వ్యవస్థను ప్రవేశపెట్టారని, కులాలు లేకుంటే ఏ రిజర్వేషన్ వ్యవస్థ ఉండేది కాదని,వర్ణ వ్యవస్థ ఉన్నంతకాలం రిజర్వేషన్ వ్యవస్థ ఉంటుందని తెలిపారు. భారత రాజ్యాంగం ద్వారా రిజర్వేషన్ వ్యవస్థ నడుస్తుందని దానిని కాపాడుకోవడం మనందరి బాధ్యతగా భావించాలన్నారు.ఈ కార్యక్రమంలో అంబెద్కర్ యూత్ అధ్యక్షులు తుడుముల అనీల్ కుమార్ , గౌరవ అధ్యక్షులు రామడుగు నారాయణ , అంబేద్కర్ క్లబ్ సంఘం సభ్యులు , గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## యువకుని ఆత్మహత్య

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలం ఎలబాక గ్రామానికి చెందిన ఊట్ల పవన్ కళ్యాణ్(25) అనే యువకుడు అదే గ్రామంలో టెంట్ హౌస్ లో పని చేసుకొంటూ ఉండేవాడు. గత కొంత కాలంగా మద్యానికి బానిసై పనికి వెళ్లకుండా ఉండడంతో ఆర్థిక ఇబ్బందులు తలెత్తడముతో మనస్థాపానికి గురై శనివారం రాత్రి ఇంటిలో ఎవరు లేని సమయంలో ఉరేసుకొని ఆత్మహత్య కు పాల్పడ్డాడు. మృతుని కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఆవుల తిరుపతి ఆదివారం తెలిపారు.

## ఉప్పల్ ఆర్వోబి పనులు పరిశీలించిన బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

కమలాపూర్, ప్రభాత వార్త:



బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఉప్పల్ ఆర్వోబి నిర్మాణ పనులను ఆదివారం పరిశీలించారు. ఆయన రైల్వే అధికారులతో మాట్లాడి ఆర్వోబి పనులు ఎప్పటిలోగా పూర్తి చేస్తారని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ చొరవతో ఉప్పల్ ఆర్వోబి పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. ఆర్వోబి పనుల్లో కీలక ఘట్టమైన గడ్డర్ల బిగింపు పనులు పూర్తయ్యాయని వివరించారు. రైల్వే శాఖ అధికారులు సెప్టెంబర్ లోపు ఆర్వోబిని ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని తెలియజేశారని పేర్కొన్నారు. ఆర్వోబి పనులు పూర్తి కావడం వల్ల ప్రజలకు ఎంతో ఉపయోగం ఉంటుందని, ట్రాఫిక్ సమస్యలు తగ్గుతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఆకుల రాజేందర్, మండల అద్యక్షులు ర్యాకం శ్రీనివాస్, మాజీ అధ్యక్షుడు కట్కూరు అశోక్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి భూపతి ప్రవీణ్, జిల్లా అధికార ప్రతినిధి తుమ్మ శోభన్ బాబు, మండల నాయకులు బిక్షపతి, ఆకాష్, సుందరయ్య, ర్యాకం సుధాకర్, ఐకెపి రవి, మొగిలి, వంశీ, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురి వార్త

## గల్ఫ్ బాధితుడికి కాంగ్రెస్ పార్టీ నాయకుల సాయం

ధర్మపురి, ప్రభాతవార్త



ఉపాధి కోసం గల్ఫ్ వెళ్లగా, ప్రమాదవశాత్తు గాయాల పాలైన నేరెళ్ల గ్రామానికి చెందిన గల్ఫ్ బాధితుడికి అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు రూ.20500 నగదుతో పాటు 25 కిలోల బియ్యాన్ని అందించారు.నేరెళ్ల గ్రామానికి చెందిన ఎలిగేటి నాగరాజు కొంతకాలం క్రితం ఉపాధి కోసం దుబాయ్ వెళ్ళాడు. ప్రమాదానికి గురికాగా కాలుకు,చేయికి తీవ్ర గాయాలు అవడంతో పనిచేయలేని స్థితిలో ఇంటికి తిరిగి వచ్చాడు. వీరి దీన స్థితిని తెలుసుకున్న గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఇట్టి సాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో కాసారపు బాలగౌడ్, జాజాల రమేష్ బైరి గణేష్,పరుశురాం, ఇంద్రాల మల్లేశం, చకినం వెంకటేశం, మామిడిపల్లి గోపాల్ తదితరులు ఉన్నారు.

## కేజీబీవి, ఎంజె పిలో అబ్దుల్ కలాం వర్ధంతి వేడుకలు

గొల్లపల్లి, ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాల మరియు ఎంజేపి బాలికల



పాఠశాలలో లీడ్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థినిలు, ఉపాధ్యాయునిలు, ఫౌండేషన్ సభ్యులు మాజీ రాష్ట్రపతి ఏ పీజే అబ్దుల్ కలాం వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం విద్యార్థులను ఉద్దేశించి లీడ్ ఇండియా ఫౌండేషన్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల శిక్షణ కార్యక్రమాల సమన్వయకర్త తాడూరి శ్రీనివాసచారి మాట్లాడుతూసామాన్య కుటుంబంలో పుట్టి ఉన్నత శిఖరాలు అదిరోహించిన వ్యక్తి అబ్దుల్ కలామ్ అని అన్నారు. భారతదేశ గౌరవాన్ని ప్రపంచ వ్యాప్తంగా తీసుకెళ్లిన మహోన్నత వ్యక్తి అబ్దుల్ కలామ్ అని కొనియాడారు. పేద కుటుంబంలో పుట్టి కృషి, పట్టుదలతో దేశం గర్వించే స్థాయికి ఎదిగారన్నారు.వారి జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన సూచించారు.ఇస్రోలో చేసిన సేవలకు గాను మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా గా పేరు తెచ్చుకున్నారు. దేశ ప్రజలకు రాష్ట్రపతిగా సేవలందించి ప్రజల మనిషిగా పేరు తెచ్చుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రత్యేక అధికారి పద్మ, ఎం జె పి ప్రధానోపాధ్యాయురాలు సుస్మిత, ఉపాధ్యాయురాళ్ళు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన సర్వేయర్,గ్రామపాలన పరీక్షలు

మహబూబాబాద్ అగ్రికల్చర్,జూలై27,ప్రభాతవార్త:

మహబూబాబాద్ జిల్లాకేంద్రంలో ఆదివారం నిర్వహించిన లైసెన్స్‌డ్ సర్వేయర్, గ్రామ పాలన అధికారుల పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. తెలంగాణ మోడల్ స్కూల్‌లో నిర్వహించిన లైసెన్స్‌డ్ సర్వేయర్ పరీక్షలలో 181మంది అభ్యర్థులకు గాను 139మంది హాజరు కాగా 42మంది గైర్హాజరైయ్యారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన గ్రామ పాలన అధికారుల పరీక్షకు 56మందికి గాను 48మంది హాజరుకాగా 8మంది అభ్యర్థులు గైర్హాజరైయ్యారు. పరీక్ష కేంద్రాల్లో జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్, అధనపు రెవిన్యూ కలెక్టర్ అనిల్‌కుమార్‌లు పరీక్ష సరళిని పరిశీలించారు.

# మైనారిటీల సంక్షేమం, అభ్యున్నతి కృషి

-పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు

- ఫిర్దౌస్ మస్జీద్ షాపింగ్ కాంప్లెక్స్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

పెద్దపల్లి, ప్రభాతవార్త



మైనారిటీల సంక్షేమం, అభ్యున్నతి కృషి చేయడం జరుగుతుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అన్నారు. పెద్దపల్లి కలెక్టరేట్ సమీపంలో నూతనంగా నిర్మించిన ఫిర్దౌస్ మస్జీద్‌లోని షాపింగ్ కాంప్లెక్స్‌ను ఆదివారం ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యేను మైనారిటీ నాయకులు సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెద్దపల్లిలో మత తారతమ్యాలు లేకుండా హిందూ ముస్లింలు కలిసి మెలిసి ఉంటారని అన్నారు. పెద్దపల్లి పట్టణంలోని మైనారిటీ వాడల్లో అనేక రకాల అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని గుర్తు చేశారు. పట్టణంలో ఎన్నో ఏండ్లుగా ముస్లిం ప్రజలు పడుతున్న కబ్రిస్తాన్ (స్మశాన వాటిక) ఇక్కట్లకు తాను శాసనసభ్యుడుగా ఎన్నికైన తర్వాత ప్రభుత్వం ద్వారా 2 ఎకరాల భూమిని మంజూరు చేశామని గుర్తు చేశారు. రానున్న రోజుల్లో ముస్లిం పేద ప్రజల కల్యాణం కోసం షాది ఖానా కూడా మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే పెద్దపల్లి పట్టణ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, జిల్లా మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్ రంగా రెడ్డి, బొంకురి శంకర్, మాజీ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, జమాతే ఇస్లామీ హింద్ అధ్యక్షులు ఎంఎ మొయిద్, ముస్లిం మత పెద్దలు, మైనారిటీలు తదితరులున్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఆర్‌డిఓ బొద్దుల గంగయ్య, కమిటీ కన్వీనర్ వలస నీలయ్య, తెలంగాణ ప్రాంత పద్మశాలి రాజకీయ విభాగం రాష్ట్ర అధ్యక్షులు వాసాల రమేష్, తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు ఆడెపు సుధాకర్, గుండేటి రాజేష్, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం కార్యదర్శి బూర్ల లక్ష్మీనారాయణ, తెలంగాణ రాష్ట్ర చేనేత ఐక్యవేదిక ఉపాధ్యక్షులు కోమటిపల్లి సదానందం, పద్మశాలి సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి పెగడ చంద్రు, పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు బత్తుల రమేష్, మండల అధ్యక్షులు, సబ్బని రాయమల్లు తదితరులున్నారు.

# భారీ వర్షాలు,వరదల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

-వ్యవసాయేతర అవసరాలకు యూరియా వినియోగిస్తే కఠిన చర్యలు

-సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

-ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రత్యేక అధికారి సర్ఫరాజ్ అహ్మద్

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:






భారీ వర్షాలు, వరదల పట్ల ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, యూరియా అక్రమ రవాణా నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రత్యేక అధికారి, హెచ్ఎండిఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రత్యేక అధికారిగా రాష్ట్ర ప్రభుత్వం నియమించిన సర్ఫరాజ్ అహ్మద్ ఆదివారం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో వివిధ శాఖల అధికారులతో జిల్లా సమీక్ష సమావేశం ఆదివారం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో వర్షాలు కురుస్తున్నందున ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. భారీ వర్షాల వల్ల గండ్లు పడే అవకాశం ఉన్న చెరువులను ముందుగానే గుర్తించాలని అన్నారు. జలాశయాలను నీటి నిలువలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అత్యవసర సమయాల్లో ఆపద మిత్ర వాలంటీర్లను అందుబాటులో ఉంచాలన్నారు. యూరియా అక్రమ రవాణా జరగకుండా, వ్యవసాయేతర అవసరాలకు వినియోగించకుండా నిరంతరం తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. గోదాముల్లో నిలువలు పరిశీలించాలని, నిల్వల వివరాలు బోర్డులో పేర్కొని టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని అన్నారు. యూరియా తీసుకెళ్లే రైతుల వివరాలు రిజిస్టర్లో నమోదు చేయాలన్నారు. వ్యవసాయ, మార్కెటింగ్, రవాణా అధికారులు యూరియా అక్రమ రవాణాను అరికట్టాలని, అక్రమ రవాణాకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. యూరియాను అవసరానికి మించి వినియోగిస్తున్నారని, దీనివల్ల నేల స్వభావం దెబ్బతింటుందని, ఈ విషయం పట్ల రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, గత సంవత్సరం డెంగీ, మలేరియా కేసులు ఎక్కడ ఎక్కువ నమోదయ్యాయో ఆ ఏరియాలను గుర్తించి ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అన్ని ప్రభుత్వాసుపత్రిలో అన్ని రకాల మందుల నిల్వలు అందుబాటులో ఉంచాలని, ఆరోగ్య సిబ్బందిని అప్రమత్తం చేయాలని, ఇంటింటికి ఆరోగ్య సర్వే వేగవంతం చేయాలని ఆదేశించారు. రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు. అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ వరద విపత్తుల సాయం కోసం కలెక్టరేట్, మున్సిపల్ కార్పొరేషన్ వద్ద 24 గంటల పాటు పనిచేసే కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేశామని అన్నారు. ఆపదమిత్ర వాలంటీర్లను అలర్ట్ గా ఉంచామని తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు 7 డెంగ్యూ, 1 మలేరియా కేసులు నమోదయ్యాయని తెలిపారు. జిల్లాలో సాధారణ సగటు వర్షపాతం 339.1 కాగా 371.7 మిల్లీమీటర్ల సగటు వర్షపాతం నమోదయిందని తెలిపారు. లోయర్ మానేరు జలాశయంలో 24 టీఎంసీల కెపాసిటీ కి గాను 6.49 టిఎంసిల నీటి నిల్వ ఉందని, 1000 క్యూసెక్కుల ఇన్ ఫ్లో ఉందని తెలిపారు. జిల్లాలో కోళ్ల ఫారాలు, పరిశ్రమలలో యూరియా అక్రమ వినియోగంపై తనిఖీలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, ఆర్డీఓ మహేశ్వర్, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# రాజన్న కోడెల సంరక్షణ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

-కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

-రాజన్న గోశాలలో రైతులకు 85 జతల కోడెల పంపిణీ

-వన మహోత్సవంలో కొబ్బరి మొక్కలు నాటిన జిల్లా కలెక్టర్

వేములవాడ రూరల్ ప్రభాతవార్త





వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి సంబంధించిన తిప్పాపూర్ గోశాల నుంచి రైతులు తీసుకున్న కోడెల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు వేములవాడ పరిధిలోని తిప్పాపూర్ లో ఉన్న వేములవాడ శ్రీ రాజ రాజేశ్వర స్వామి ఆలయానికి సంబంధించిన గోశాలలోని 85 జతల కోడెలను 170 జీవాలను అర్హులైన రైతులకు ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గోశాల నుంచి పంపిణీ చేసే కోడెలను కేవలం వ్యవసాయ అవసరాలకు మాత్రమే ఉపయోగించాలని స్పష్టం చేశారు. వాటిని పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు తీసుకోవడంతో పాటుకేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. కోడెల సంరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, వ్యవసాయ విస్తరణ అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ కోడెల స్థితిగతులపై ఆరా తీస్తారని తెలిపారు. కోడెలను పొందిన రైతులు వాటి సంరక్షణ బాధ్యతను పక్కాగా చూడాలని సూచించారు. వాటిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి సంరక్షించాలని కలెక్టర్ పేర్కొన్నారు.అలాగే వన మహోత్సవంలో భాగంగా గోశాల ఆవరణలోని రోడ్డు వెంట కొబ్బరి మొక్కలను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అధికారులతో కలిసి నాటారు. అనంతరం గోశాలలో పరిశీలించి.. అధికారులకు పలు సలహాలు సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజ రాజేశ్వర స్వామి ఆలయ ఇంచార్జి ఈఓ రాధాభాయి, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, తదితరులు ఉన్నారు.

# పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లాలో జిపిఓ గ్రామ పాలనాధికారి లైసెన్స్ ల్యాండ్ సర్వేర్ పరీక్ష కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ పరిశీలించారు జగిత్యాల జిల్లా



కేంద్రం లోని ఎస్ కే ఎన్ ఆర్ గవర్నమెంట్ డిగ్రీ !! పీజీ కళలశాలలో ఆదివారం రోజు నిర్వహించిన లైసెన్స్ సర్వేయర్ మరియు గ్రామ పాలన అధికారి పరీక్ష లు నిర్వహించిన పరీక్ష కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్. ఈ సందర్భగా కలెక్టర్ అన్ని పరీక్ష హాల్లో తిరిగి పరీక్షలు రాస్తున్న వారినిపరిశీలించడ జరిగింది. లైసెన్స్ సర్వేయర్ పరీక్షకు మొత్తం 148 అభ్యర్థులకు గాను 127 మంది హాజరు అయినారు. అలాగే గ్రామ పాలన అధికారి అభ్యర్థులు 29 గాను 21 మంది హాజరు అయినారు. పరీక్షల నిర్వహణ పట్ల కలెక్టరు సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో చీఫ్ సూపరింటెండెంట్ అరిగేల అశోక్, పరిశీలకుడు ఎస్సీ అభివృద్ధి అధికారి కె. రాజ్ కుమార్, నోడల్ అధికారి ఆర్.వెంకట్ రెడ్డి, ఆర్డీవో జీవకర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ స్పందన,శ్రీనివాస్ తహసీల్దార్లరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# గ్రామపాలనాధికారి,సర్వేయర్ల పరీక్షను సమీక్షించిన అడిషనల్ కలెక్టర్

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

కరీంనగర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఆదివారం నిర్వహించిన గ్రామపాలన అధికారుల(జి. పి.ఓ) నియామక పరీక్ష, లైసెన్స్ సర్వేయర్ల ఫైనల్ పరీక్ష ను అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్ సమీక్షించారు. వీఆర్వో,వీఆర్ఏలను తిరిగి రెవెన్యూ శాఖలోకి తీసుకునేందుకువారిని గ్రామ పాలన అధికారులుగా నియమించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తుంది.ఈ మేరకు జిపిఓ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న వీఆర్వో, వీఆర్ఏలకు గతంలో ఒకసారి పరీక్ష నిర్వహించగా 172 మంది వీఆర్వో వీఆర్ఏలు పరీక్షకు హాజరయ్యారు. ఈ పరీక్ష కోసం మరోసారి ప్రభుత్వం అవకాశం కల్పించగా 37 మంది దరఖాస్తు చేసుకొని 30 మంది వీఆర్వో వీఆర్ఏలు ఆదివారం పరీక్ష రాశారు. అదేవిధంగా లైసెన్స్‌డ్ సర్వేయర్ శిక్షణ పొందుతున్న 274 మంది అభ్యర్థులకు తుది పరీక్షను ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఆదివారం నిర్వహించారు. ఇందులో 233 మంది పరీక్షకు హాజరయ్యారు. ఈ రాత పరీక్ష కేంద్రాన్ని అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్ సందర్శించి అక్కడ ఏర్పాట్లను పరిశీలించారు.

